తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




బుధవారం డిసెంబర్ 10 2025 | సంపుటి :03 | సంచిక :160 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు:
## ఇండిగో సంక్షోభంపై మోదీ



- ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని, ప్రజలను వేధించడానికి కాదని ఆయన స్పష్టం చేశారు.
- ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎన్డీయే పక్ష సమావేశంలో మోదీ మాట్లాడారని వెల్లడించారు.
- సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని, చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారని కేంద్ర మంత్రి తెలిపారు.

2లో

## ఎన్నికల సంస్కరణలపై మూడు ప్రశ్నలు సంధించిన రాహుల్‌గాంధీ



ఎన్నికల సంస్కరణల పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందన్నారు. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే తప్పు చేసినా శిక్ష అనుభవించకుండా తప్పించుకునే అవకాశాన్ని ఈసీ కి కల్పించారన్నారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. పేజి 2లో

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



2లో

## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది



2లో

# భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు



- రెండో రోజు పెట్టుబడుల వెల్లువ
- ఫుడ్ ప్రాసెసింగ్ డేటా సెంటర్లు
- ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
- సిఎం కార్యాలయం వెల్లడి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷-తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.

2లో

## ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ



మిగతాది 2లో

- తెలంగాణ ఎకానమీ ప్రస్తుతం దాదాపు %వి%185 బిలియన్ల వరకు ఉంది.
- 3 ట్రిలియన్ డాలర్లు చేరుకోవడానికి 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాల్సిన అవసరం ఉంది.
- ఇంతటి స్థాయిలో వృద్ధి చెందడం దేశ ఎకానమీ చరిత్రలో లేని లక్ష్యమని పేర్కొన్నారు.

## డిసెంబరు 9.. రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు: కేటీఆర్



హైదరాబాద్: తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. విజయ్ దివస్ సందర్భంగా ఆయన ఎక్స్‌లో.. కేసీఆర్ దీక్ష విరమించిన ఫోటోలు పంచుకున్నారు. సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అని తెలిపారు. నవంబర్ 29న దీక్షా దివస్ లేకుంటే డిసెంబర్ 9 విజయ్ దివస్ లేదన్న ఆయన.. డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని అన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అనిత



అమరావతి: అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంశాఖ మంత్రి అని అన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.

## అమెరికాలో కొనసాగుతున్న మంత్రి లోకేశ్ పర్యటన..
### ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

- లోకేశ్ అమెరికా పర్యటన లక్ష్యం: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు.
- ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు: ఆయన ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.



2లో

## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు: మంత్రి అనగాని



మిగతాది 2లో

## పరకామణి చోరీ కేసు.. హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక



మిగతాది 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# సంపాదకీయం

## సౌదీలో మద్యం అమ్మకాలపై నిబంధనల సడలింపు

సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల విషయంలో మరో కీలక నిర?యం తీసుకుంది. దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు 'ప్రీమియం రెసిడెన్సీ' హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది. రియాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగానే ఈ సడలింపులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా సౌదీలో మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేయడం, సినిమా థియేటర్లు, వినోద కార్యక్రమాలకు అనుమతివ్వడం వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రియాద్‌తో పాటు దేశంలోని మరో రెండు నగరాల్లో కూడా కొత్త మద్యం దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం.

## కాశ్మీర్‌లో చైనా జాతీయుడి అరెస్ట్..

వీసా నిబంధనలను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా కశ్మీర్, లడఖ్ లలోని అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించిన చైనా జాతీయుడిని శ్రీనగర్‌లో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని ఏమైనా లీక్ చేశాడా? అనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. వివరాల్లోకి వెళితే, హూ కాంగ్‌తాయ్ (29) అనే చైనా పౌరుడు నవంబర్ 19న టూరిస్ట్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. నిబంధనల ప్రకారం వారణాసి, ఆగ్రా, జైపూర్, గయ వంటి కొన్ని బౌద్ధ క్షేత్రాలను మాత్రమే అతను సందర్శించాలి. కానీ అతడు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో నమోదు చేసుకోకుండానే లడఖ్‌లోని లేహ్, జన్స్కర్‌తో పాటు కశ్మీర్ లోయలోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో పర్యటించాడు. జన్స్కర్‌లో మూడు రోజుల పాటు ఉండి, స్థానిక బౌద్ధారామాలతో పాటు వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించాడు. దక్షిణ కశ్మీర్‌లోని ఆర్మీ విక్టర్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న అవంతిపుర బౌద్ధ శిథిలాలతో పాటు హజ్రత్‌బల్ దర్గా, శంకరాచార్య హిల్, దాల్ సరస్సు వంటి ప్రాంతాల్లో అతడి కదలికలు అనుమానాలకు తావిచ్చాయి. భారత్‌కు వచ్చిన వెంటనే బహిరంగ మార్కెట్‌లో ఒక ఇండియన్ సిమ్ కార్డును కూడా సంపాదించడం గమనార్హం. అతడి ఫోన్‌లోని బ్రౌజింగ్ హిస్టరీలో సీఆర్పీఎఫ్ మోహరింపు, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాల గురించి వెతికినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో తాను అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో ఫిజిక్స్ చదివానని, గత తొమ్మిదేళ్లుగా అక్కడే ఉంటున్నానని హూ కాంగ్‌తాయ్ తెలిపాడు. తనకు ప్రయాణాలంటే ఇష్టమని, వీసా నిబంధనల ఉల్లంఘన గురించి తనకు తెలియదని చెబుతున్నాడు. అతడిని ప్రస్తుతం శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని బుద్గాం జిల్లా హుమ్హామా పోలీస్ పోస్టులో విచారిస్తున్నారు. అతడి పర్యటన వెనుక అసలు ఉద్దేశాన్ని రాబట్టేందుకు భద్రతా ఏజెన్సీలు ప్రయత్నిస్తున్నాయి.

## ఎన్నికల సంస్కరణలపై మూడు ప్రశ్నలు సంధించిన రాహుల్‌గాంధీ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?
సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?
భాజపాకు అనుకూలంగా ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ పైనా రాహుల్ గాంధీ లోక్‌సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

## అమెరికాలో కొనసాగుతున్న మంత్రి లోకేశ్ పర్యటన..

మొదటి పేజీ తరువాయి

అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశమయ్యారు. అమరావతిలో డిజైన్ %ట% ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

అమరావతి: 'జీరో ఎర్రర్ రెవన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు.
గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. " గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత చెప్పారు" అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.

## పరకామణి చోరీ కేసు.. హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక

మొదటి పేజీ తరువాయి

తిరుమల: పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక ఇచ్చింది. నిందితుడు రవికుమార్ విదేశీ కరెన్సీని చోరీ చేస్తూ అడ్డంగా దొరికిన కేసును లోక్ అదాలత్ వద్ద రాజీ చేయడంపై హైకోర్టుకు అదనపు నివేదిక సమర్పించింది. అయితే, దీనికి సంబంధించిన మరో 2 సెట్లను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్‌కు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నివేదిక ఆధారంగా లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం చట్టబద్ధత అవునా, కాదా? అని హైకోర్టు తేల్చనుంది. ఇందుకోసం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

## ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశ ఎకానమీ చరిత్రలో లేని అత్యంత భారీ లక్ష్యాన్ని 2047 కోసం నిర్దేశించుకున్నామని, తెలంగాణను ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో భాగంగా రెండో రోజు 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం కోసం మూలధనం, ఉత్పాదకత పెంపు అంశంపై సెషన్ నిర్వహించారు. దీనిలో భట్టి విక్రమార్కతో పాటు విజన్ డాక్యుమెంట్‌లో కీలకపాత్ర పోషించిన ప్రొఫెసర్ ప్రసన్న తాంత్రి, ఐఎస్‌బీ ఫ్యాకల్టీ ఆదిత్య, పారిశ్రామికవేత్త పరశురాం పాక, ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.
తెలంగాణ రైజింగ్ 2047 కేవలం డాక్యుమెంట్ కాదు, భవిష్యత్ కోసం తాము చేస్తున్న ప్రతిజ్ఞ అని ఉపముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ఎకానమీ ప్రస్తుతం దాదాపు 185 బిలియన్ డాలర్ల వరకు ఉందని చెప్పారు. త్రీ ట్రిలియన్ డాలర్లు చేరుకునేందుకు 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గుజరాత్, కర్ణాటక సహా దేశంలోని ఏ రాష్ట్రం కూడా అంత స్థాయిలో వృద్ధి చెందలేదని, దేశ ఎకానమీ చరిత్రలో లేని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు పేర్కొన్నారు. కేవలం కష్టపడితేనే, మరిన్ని రోడ్లు.. భవనాలు కడితే మాత్రమే లక్ష్యాన్ని చేరుకోలేమని.. ఎకానమీ ప్రాథమిక సూత్రాలను మార్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. క్యాపిటల్, ఇన్నోవేషన్ కలిపి ఉత్పాదకత పెంచడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమని పేర్కొన్నారు. డీప్ టెక్, ఏఐ, క్యాంటమ్ కంప్యూటింగ్‌లు ఇప్పుడు కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో తెలంగాణను ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్‌తో ప్రాంతాల వారీ ప్రణాళికతో విజన్ డాక్యుమెంట్ వస్తోందని చెప్పారు.

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు


మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. " 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుంది" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్–1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్–2 భాషా పరీక్ష జరగనుంది.



The SSC Public Examinations, March 2026 are scheduled as detailed below. All DEOs and Heads of Institutions are requested to ensure that the schedule is communicated to every Class X student and to take all necessary steps for the smooth conduct of the examinations.

| DATE & DAY | SUBJECT & PAPER WITH CODE | TIMINGS |
|---|---|---|
| 14-03-2026 Saturday | First Language -(Group-A) (01T&02T, 01A&02A, 01K&02K, 01U&02U, 01H & 02H and 01M&02M) | 9:30 AM to 12:30 PM |
| | First Language Part-I (Composite Course) 03T, 03U | 9:30 AM to 12:50 PM |
| | First Language Part-II (Composite Course) (04 S, 05 & 08H) | |
| 18-03-2026 Wednesday | Second Language (09H, 09T & 09U) | 9:30 AM to 12:30 PM |
| 23-03-2026 Monday | Third Language (English) (13E & 14E) | 9:30 AM to 12:30 PM |
| 28-03-2026 Saturday | Mathematics (15E&16E, 15T&16T, 15A&16A, 15K&16K, 15U&16U 15H&16H and 15M&16M) | 9:30 AM to 12:30 PM |
| 02-04-2026 Thursday | Science Part-I -Physical Science (19E, 19T, 19A, 19K, 19U, 19H & 19M) | 9:30 AM to 11.00 AM |
| 07-04-2026 Tuesday | Science Part-II -Biological Science (20 E, 20 T, 20 A, 20 K, 20 U, 20 H, 20 M) | 9:30 AM to 11.00 AM |
| 13-04-2026 Monday | Social Studies (21E&22E, 21T&22T, 21A&22A, 21K&22K, 21U&22U, 21H&22H and 21M&22M) | 9:30 AM to 12:30 PM |
| 15-04-2026 Wednesday | OSSC Main Language Paper-I (Sanskrit & Arabic) -(23 & 25) | 9:30 AM to 12:30 PM |
| | SSC Vocational Course (Theory) (31 to 93) | 9:30 AM to 11:30 AM |
| 16-04-2026 Thursday | OSSC Main Language Paper-II (Sanskrit & Arabic) (24 & 26) | 9:30 AM to 12:30 PM |

NOTE:
1. Part-B (Objective Paper) must be answered only in the permitted time : (i) last 30 minutes for all subjects except English and Science; (ii) last 15 minutes for Physical Science and Biological Science; (iii) along with Part-A for English.
2. All Academic Course subjects/papers shall be common to both SSC Academic Course candidates and OSSC Course candidates.
3. The SSC Public Examinations, March-2026, shall be conducted strictly in accordance with the above time-table, notwithstanding any declaration of Public Holiday or General Holiday by the Government in respect of any of the scheduled dates.
4. The performance of candidates who answer a wrong Question Paper or wrong combination will be cancelled. Candidates must ensure that they receive and answer only the correct and authorised Question Paper for which the Examination Fee has been paid and printed on Hall Ticket.
5. The performance of a candidate shall be cancelled if the candidate appears at any Examination Centre other than the Centre allotted by this office.

DIRECTOR

To
All Print /Electronic Media with a request to publish as a NEWS item .
All Heads of High Schools in the State
Copy to All DEOs /RJDSE ( Warangal /Hyderabad) in the State
Copy Submitted to the Principal Secretary Education for favour of info
Copy Submitted to the Director of School Education for favour of info.

## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు. వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷–లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది. ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు. హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్–ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ–స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది.
మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు.
బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు. రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకి హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలి÷యైర్2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు:

మొదటి పేజీ తరువాయి

ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని.. ప్రజలను వేధించడానికి కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్డీయే పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు .
"ప్రభుత్వం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి. నియమనిబంధనలు మంచివే. అయితే వ్యవస్థను మెరుగుపర్చేందుకు వాటిని రూపొందించాలి. అవి ప్రజలను వేధించకూడదు" అని ప్రధాని మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేసుకున్నారు. "సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు" అని వెల్లడించారు. వారం రోజులకు పైగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దాంతో రోజుకు వందల సంఖ్యలో సర్వీసులు రద్దు, ఆలస్యమవుతున్నాయి. దాంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తూ ఇబ్బందిపడుతోన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయి.
ఇండిగో సంక్షోభం.. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో తనిఖీలు
ఈ పరిణామాలను కేంద్రం ఇప్పటికే సీరియస్‌గా తీసుకుంది. దీనిపై విచారణ కమిటీని వేసింది. ఇక ఈ అవాంతరాలకు ప్రధానంగా ఐదు అంశాలు కారణమని ఇండిగో ప్రాథమికంగా వెల్లడించింది. స్వల్ప సాంకేతిక లోపాలు, విమానాల షెడ్యూళ్లను మార్చడం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, విమానయాన వ్యవస్థలో పెరిగిన రద్దీ దీనికి కారణం అని తెలిపింది. కొత్తగా అమల్లోకి వచ్చిన 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ ఫేజ్ %××%' (%ఖీణూ ౖహ్టుంవ ××%) రోస్టరింగ్ నియమాలు కూడా ఒక కారణంగా పేర్కొంది. ఇప్పటికే ఈ కొత్త నియమాలను కేంద్రం తాత్కాలికంగా పక్కనపెట్టిన సంగతి తెలిసిందే.

# పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ డెస్టినేషన్ సీఎం రేవంత్ రెడ్డి కృషి భవిష్యత్తరాలకు భరోసా....

– టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు గల నాయకత్వంలో తెలంగాణ తన సాహసోపేతమైన, భవిష్యత్ దృక్పథాన్ని జీవం పోస్తోందనీ పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీర్‌ఖాన్‌పేట్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ లతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించే లక్ష్యంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అత్యుత్తమ స్థాయిలో ఏర్పాట్లు చేసారన్నారు. 2047 నాటికి $ 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి ధైర్యమైన మౌలిక సదుపాయాల విస్తరణ మరియు స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో తెలంగాణ కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు






రోజులకు కలిపి 5,39,495 లక్షల కోట్లు పెట్టుబడులు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులు, రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ పెట్టుబడులు దోహదం చేస్తాయి అన్నారు. పాలనా విధానాల్లో స్పష్టత, అభివృద్ధి ప్రణాళికలో వేగం, భవిష్యత్తు విషయంలో ఆశావాహ దృక్పథంతో తెలంగాణ పరుగులు తీస్తుందని చెప్పడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎకానమీ 185 బిలియన్ డాలర్లుగా ఉంది. రాబోయే 22 ఏళ్లలో ఈ ఎకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే మా లక్ష్యం అని అన్నారు. ఉద్యోగిత, ఉపాధికల్పన, ఆర్థికాభివృద్ధి సాధనే రేవంత్ పాలనా ప్రధాన లక్ష్యంగా సాగుతుంది అన్నారు. తెలంగాణ విజన్ విశ్వవ్యాప్తంగా విస్తరింపచేసి పెట్టుబడులను, పరిశ్రమలను ఆహ్వానించి రాష్టాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేసే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సబ్బండ వర్గాలు బలమైన ఆశయాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 'ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తూ తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో ' తెలంగాణ రైజింగ్ 2047 ' లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# మంచిర్యాల మెడికల్ కాలేజీకి రెండు బస్సులు మంజూరు - జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వంశీకృష్ణ లేఖ

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 9:**


VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA
Office of the District Collector
Vamsi Krishna Gaddam
33, Ferozeshah Road, New Delhi - 110001

మంచిర్యాల మెడికల్ కాలేజీ విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బందికి అత్యవసరమైన రవాణా సదుపాయాలను మెరుగుపరచడానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, రెండు బస్సుల కొనుగోలుకు మొత్తం ?80 లక్షలు MPLADS నిధుల నుంచి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఎంపీ అధికారికంగా లేఖ సమర్పించారు.

ఎంపీ వంశీకృష్ణ సమర్పించిన లేఖ ప్రకారం ప్రస్తుతం ఒక్క బస్సు అంచనా వ్యయం -40 లక్షలు, రెండు బస్సుల కోసం మొత్తం ?80 లక్షలు అవసరమని పేర్కొన్నారు. ఈ బస్సులు మెడికల్ విద్యార్థులు, ఇంటర్న్, అధ్యాపక సిబ్బంది ప్రతిరోజూ ఎదుర్కొనే రవాణా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ బస్సులు ఉపయోగపడే ముఖ్య అంశాలు:

విద్యార్థుల క్లినికల్ పోస్టింగ్స్, అకడమిక్ ఫీల్డ్ విజిట్స్ గ్రామీణ వైద్య శిబిరాలు మరియు మెడికల్ అవుట్‌రిచ్.అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో స్పందన వ్యవస్థ

విద్యార్థులు మరియు సిబ్బందికి రోజువారీ రవాణా

మెడికల్ కాలేజీ అభివృద్ధి, విద్యార్థుల శిక్షణా ప్రమాణాల పెంపు, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణలో ఈ బస్సులు కీలకమని ఎంపీ పేర్కొన్నారు.

మెడికల్ రంగానికి తక్షణ అవసరమైన ఈ సౌకర్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన MPLADS నిధుల మంజూరు, విడుదల ప్రక్రియను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను ఎంపీ వంశీకృష్ణ కోరారు.

# బెల్లంపల్లి వ్యాపారుల బందు విజయవంతం



**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 9 జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 9:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ వ్యాపారస్తుల బంద్ కు అనూహ్య స్పందన వచ్చింది. బజార్ ఏరియాలో ఏరియాలో మున్సిపల్ అధికారులు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను ఆపివేయాలంటూ మంగళవారం వ్యాపారస్తులు బంద్ పాటించారు. రోడ్డు విస్తరణతో తమ దుకాణాలకు నష్టం జరిగి జీవనోపాధినీ కోల్పోతామని వాపోయారు. బంద్ ను పురస్కరించుకొని వ్యాపారస్తులు పుర విధుల్లోపెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. వ్యాపారస్తుల బంద్ తో బజార్ ఏరియా నిర్మానుష్యంగ మారింది.

**రోడ్డు విస్తరణ పనులు ఆపాలి..**

బెల్లంపల్లి వ్యాపారస్తులకు నష్టం చేస్తున్న బజారు ఏరియా రోడ్డు వెడల్పు పనులను నిలిపివేయాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు చేపట్టిన బంద్ కు ఆయన మద్దతు పలికారు. వ్యాపారాల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ముందు చూపు లేకుండా ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లిలో రోడ్డు విస్తరణ పేరట వ్యాపారస్తులకు తీరని నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణతో వ్యాపారస్తులకు జరిగే నష్టాన్ని గమనలోకి తీసుకోకుండా రోడ్డు విస్తరణను చేపట్టడంపై మండిపడ్డారు. ప్రధానంగా ఎమ్మెల్యే ఒంటెత్తు పోకడలపై ఆయన ధ్వజమెత్తారు. పట్టణాభివృద్ధి, పేరుతో అధికారులు వ్యాపారస్తులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మునిసిపల్ అధికారులు ఇప్పటికైనా రోడ్డు విస్తరణను కుదించాలని డిమాండ్ చేశారు. కాంటా చౌరస్తా వరకే రోడ్డు విస్తరణ పనులను పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.

# భారీ స్థాయిలో అక్రమంగా మట్టి తరలింపు పై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రంగాపురం):**
బిక్కవోలు మండలం రంగాపురం కుడుముల చెరువు దగ్గర నుండి భారీ స్థాయిలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్లు అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మంగళవారం బిక్కవోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి మట్టి మాఫియా పెద్ద ఎత్తున తరలిస్తుందని విమర్శించారు.ఐవై డివిజన్ ఇచ్చిన అనుమతి ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే లారీలు తిరగాలని అయితే అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా లారీలు తిరగడంతో రంగాపురం పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులతోపాటు భయభ్రాంతులకు గురవుతున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి ఆరోపించారు. మట్టి అక్రమ రవాణా ఘటనపై పోలీస్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడినప్పటికీ మాకు సంబంధం లేదంటూ బాధ్యత రహితంగా తప్పించుకునే సమాధానం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా డ్రైవర్లను ప్రశ్నించగా జీవోకు విరుద్ధంగానే మట్టి తరలించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.అక్రమ మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని బిక్కవోలు సబ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు.వైసిపి బిక్కవోలు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి తదితరుల నేతలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో ఘనంగా విజయ్ దివాస్...

– మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో విజయ్ దివాస్ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిగా...పార్సంది శ్రీకాంత్,వాలా హరీష్,సంగారెడ్డి,కిరణ్ యాదవ్,అల్లావుద్దీన్,రామకృష్ణ గౌడ్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,తెలంగాణ తల్లి మరియు కె.సి.ఆర్ చిత్రపటలకు పాలాభిషేకం చేసి, తెలంగాణ ఏర్పాటు విజయానికి సూచికగా పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేయడం జరిగినది.



సామ వెంకట్ రెడ్డి ,బొబ్బ నవత రెడ్డి,శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని,విజయ్

దివాస్ చరిత్రలో నిలిచిపోయే రోజు అని,కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే కేసీఆర్ 11 రోజుల దీక్ష డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని అని, అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ గారు తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును గా గుర్తు చేసుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ప్రకాష్,సలీం,బల్ రాజ్, బాబు మల్లేష్,రాజు,గణేష్ రెడ్డి,గౌస్,వంశీ,శ్రీను,శివ,సునీత,శభనా,అనంత రెడ్డి,మలేష్,గిరి,అష్రాఫ్,నగేష్ రెడ్డి,బాబా,జె. వి.రావు,దొంతి చిన్న,రాజ్ కుమార్,గిరి,ఉపేందర్,మొదలగువారు సుమారు 150 మంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే.జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర

– టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య
– ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ

**కుత్బుల్లాపూర్(తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) డిసెంబర్ 09:**

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్




ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ



ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.

3

## వివేకానంద నగర్ డివిజన్లో ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు డిసెంబర్ 9 'విజయ్ దివాస్' సందర్భంగా మంగళవారం ఉదయం రిక్షా పుల్లర్స్ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పడ్డ తొలి అడుగు విజయాన్ని సూచిస్తూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పింక్ బెలూన్లను గాలిలోకి వదిలారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డిసెంబర్ 9 అనేది తెలంగాణ చరిత్రలో ఒక అపూర్వమైన రోజు అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి అమరణ నిరాహార దీక్ష ప్రారంభించినా తరువాత ప్రతిస్పందనగా అమరుల త్యాగాలు, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమవుతుంది అని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు.
డిసెంబర్ 9 మనకు నేర్పిన గొప్ప పాఠం అని ప్రజలు ఏకమైతే చరిత్రలు మారుతాయనీ హక్కుల కోసం నిలబడ్డప్పుడు ప్రభుత్వాలు తల వంచుతాయి అని కార్పొరేటర్ అన్నారు. మన ఉద్యమానికి వచ్చిన ఫలితాన్ని గౌరవిస్తూ మన తెలంగాణను అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, జగదీష్ గౌడ్ ,వేముల ఆంజనేయులు, ప్రవీణ్, యశ్వంత్ ,కృష్ణారావు, సత్యనారాయణ, విక్రమ్, మోహన్ రావు, యాదగిరి, వాసు,రామచందర్, రామ్మూర్తి, అనిల్, శ్రీనివాస్ ,శంకర్, లక్ష్మణ్, రవి, బాబు, కొండలరావు, రాజు, రాజశేఖర్, శ్రీను, జై, రమేష్ రావు,హరి, కిరణ్, నాగేష్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, కె.వి. రావు, యూసుఫ్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్ధి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంకష్టహర చతుర్థి సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలో వెలసిన శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, శ్రీ లక్ష్మి గణపతి స్వామివారికి అభిషేకాలు చేసి, భక్తుల విజయాలకు అవరోధాలు తొలగి సుఖశాంతులు చేకూరాలని ఆ విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు.

## ఎమ్మెల్యే కు జ్ఞాపిక అందజేసిన మురారశెట్టి సునీల్



**తెలుగు-వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి అనపర్తి/పెదపూడి):**
సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ నుండి తూర్పు డెల్టా రబీ సాగునీరు ఈ నెల 1 న విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి జ్ఞాపిక అందజేశారు.మంగళవారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి కి గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ అనపర్తి నియోజకవర్గ డిసి చైర్మన్లు,నీటి సంఘం అధ్యక్షులు, ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.

**న్యూఢిల్లీ,డిసెంబర్9 తెలుగు వెలుగు**
రూపాయి బలహీనత ఎఫెక్ట్‌తో బంగారం, వెండి ధరలు భగభగ మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల తగ్గినట్లే తగ్గిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంటుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతుండటంతో.. దేశీయంగా కూడా పెరుగుతున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. గోల్డ్ ధర తగ్గగా.. సిల్వర్ ధర పెరిగింది.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,090 ఉంది.. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,19,250 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 ఉంది. కిలో వెండి ధర రూ.1,99,000 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,240, 22 క్యారెట్ల ధర రూ.1,19,400 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,090, 22 క్యారెట్ల ధర రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,30,910.. 22 క్యారెట్ల ధర రూ.1,20,000 ఉంది. వెండి కిలో ధర రూ.1,99,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,30,090, 22 క్యారెట్లు రూ.1,19,250 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,90,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి.

# కూకట్పల్లిలో ఘనంగా ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. ఈ సందర్భంగా బండిరమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు .ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ ధ్వజమెత్తారు. డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు. గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని రమేష్ కితాబునిచ్చారు. విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు

- వేములవాడ పట్టణ బిఆర్ఎస్ నాయకులు
-వేములవాడలో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షకు చారిత్రాత్మక విజయం దక్కిన డిసెంబర్ 9 తేదీని 'విజయ్ దివస్'గా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం పట్టణ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో నాయకులు విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేసిఆర్ అమరన నిరాహార దీక్ష రోజులను గుర్తు చేసుకుంటూ పింక్ బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని గుర్తు చేశారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు కేంద్ర ప్రభుత్వం తల్గొగ్గి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన మహత్వపూర్ణమైన ఘట్టంమని, సుమారు 60 సంవత్సరాల సుదీర్ఘ ఆకాంక్షకు ఆ రోజు ఒక రూపం వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, నాయకులు,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, గన్నమనేని రామా రావు, ముద్రకోల వెంకన్న, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, జోగిని శంకర్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, బాలయ్య గౌడ్, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం,పులి రవి, సత్యనారాయణ రెడ్డి, అంజత్ పాషా, సందీప్,ఆంజీ,కమలాకర్, రఫిక్, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుల రూపురేఖలు మారుస్తాం

» సైదాబాద్లో ఎర్రకుంటను అభివృద్ధి చేస్తాం
» రామంతాపూర్ చిన్నచెరువును ఆహ్లాదంగా మారుస్తాం
» ప్రభుత్వానికి నివేదించి పనులు ప్రారంభిస్తామన్న హైడ్రా కమిషనర్





**హైదరాబాద్, డిసెంబర్ 09 తెలుగు వెలుగు**
నగరంలో చెరువుల పరిరక్షణతో పాటు..,అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. చెరువులకు పట్టిన మురుగును వదిలించడంతో పాటు.. ఆ పరిసరాలు ఆహ్లాదకరంగా మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని.. ఆ దిశగా హైడ్రా పూర్తి స్థాయిలో పని చేస్తోందన్నారు.నగరంలో చెరువుల కబ్జాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సైదాబాద్లోని ఎర్రకుంట చెరువుతో పాటు.. రామంతాపూర్లోని చిన్న చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నగరంలో చెరువులు కబ్జా కాకుండా ఫెన్సింగ్ వేయడంతో పాటు.. వాటి రూపురేఖలను మార్చుతామన్నారు. హైడ్రా తొలివిడతా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణలో ఇప్పటికే బతుకమ్మకుంటను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. మరో 5 చెరువులు త్వరలోనే ప్రారంభానికి సిద్ధమౌతున్నాయని అన్నారు. అదే మాదిరి సైదాబాద్లోని ఎర్రకుంట చెరువును కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. 6 ఎకరాలకు పైగా ఉన్న చెరువుకు హైడ్రాలిక్ ఫ్యూచర్స్ అన్నీ ఉన్నాయని అన్నారు. కొంతమంది ఈ చెరువు తమదిగా చెబుతున్నారని.. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్సీ( నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) మ్యాప్లు, శాటిలైట్ చిత్రాలు, గ్రామ రికార్డులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎక్కడా ఎలాంటి వివాదానికి ఆస్కారం లేకుండా..పారదర్శకంగా చెరువుల అభివృధిని చేపడుతున్నామన్నారు. ఎర్రకుంట అభివృద్ధితో పరిసరాలన్నీ ఎంతో ఆహ్లాదంగా మారుతాయని చెప్పారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డితో పాటు.. పలువురు ఈ సందర్భంగా కమిషనర్ను కలిసి చెరువును అభివృద్ధి చేయాలని వినతిపత్రాలు అందజేశారు.
రామంతాపూర్ చిన్న చెరువు రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపి.. వెంటనే పనులు ప్రారంభిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్కడి స్థానికులకు హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు.. రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి హైడ్రా కమిషనర్ను కలిసి చెరువును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ఉన్న ఈ చెరువులు వరద కట్టడికి ఎంతో దోహదపడతాయని.. మరీ ముఖ్యంగా మూసీ నదికి ఆనుకుని ఉన్న చెరువులను రక్షించుకుంటే వరదలను చాలా వరకు నియంత్రించవచ్చునన్నారు. నగరంలో దక్షిణ, తూర్పు భాగంలో వరదలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇక్కడ చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. రామంతాపూర్ చిన్న చెరువు చుట్టూ అనేక నివాస ప్రాంతాలున్నాయని.. భూగర్భజలాలు కూడా కలుషితంగా మారాయని.. ఈ నేపథ్యంలో ఈ చెరువు అభివృద్ధిని వెంటనే చేపడతామన్నారు. చెరువులో పూడికను పూర్తి స్థాయిలో తొలగించి మంచి నీరు చేరేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. వాకింగ్ ట్రాక్లు, పిల్లల ప్లే ఏరియాలు, ఓపెన్ జిమ్ ఇలా ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చెరువులను అభివృద్ధి చేస్తామన్నారు.

# సాయిబాన్ పేట గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి

-మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించగలరు.
- అవ్వా నీ ఓటు నాకే వేయాలి-శేరి నాగిరెడ్డి

**తెలుగు వెలుగు అందోలు ప్రతినిధి:**
ఆందోల్ మండలంలోని సాయిబాన్ పేట గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శేరి నాగిరెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ ఓటర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని





నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నేను ఎప్పుడూ స్థానికంగానే ఉండి ప్రజల్లోనే ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలోని ఓటర్లు అందరూ పెద్ద మనసుతో ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను దీవించి అత్యధిక మెజారిటతో సర్పంచ్ గా గెలిపించాలని శేరి నాగిరెడ్డి ఓటర్ మహాశయులను కోరారు.

# జనరల్ స్థానాలలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

» మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవసం చేసుకోవాలి
» పార్టీ పరంగా టికెట్ లు ఇస్తామన్న పార్టీలు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు
» కాంగ్రెస్, బిజెపిలకు మాట మార్చడంలో, మోసం చేయడంలో ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవు
» ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం
» 'చలో ఢిల్లీ" పోస్టర్ ఆవిష్కరణలో వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ వెల్లడి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీల కతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ బాల సముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42% బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, పార్లమెంట్ నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదో బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించడం వలన కేవలం 2300 సర్పంచ్ సీట్లు బీసీలకు వచ్చినవి.. ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు దొడ్డపల్లి రఘుపతి, డా. చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తమ్మేల శోభరాణి, తెల్ల సుగుణ, కిషోర్ భీమగాని యాదగిరి, బక్కి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పండి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్పంచ్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ హెచ్చరించారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 17 శాతం రిజర్వేషన్లు కూడా సరిగ్గా అమలు కాలేదని, దీంతో బీసీలు వేలాది మంది సర్పంచ్లు కాకుండా పోయారని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కాచిగూడ, మోతిమార్కెట్లోని బీసీ మహాసభకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 23 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతానికి తగ్గించడం సిగ్గుచేటని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధి ప్రస్తుత పార్లమెట్ శీతాకాల సమావేశాల్లో ప్రైవేట్ బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు సంఘటితంగా సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు పి. కృష్ణ. భూషణ్ భాస్కర్, ముత్యాలరావు, డాక్టర్ ప్రశాంత్ నిమ్మర్, ప్రదీప్ గౌడ్, సత్యపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహిద్దాం

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించు కుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ.. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలీంగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏద్కైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.
ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజమహేంద్ర నాయక్తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలుపాల్గోన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా అభిలాష్ గౌడ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఆధ్యక్షుడిగా మేడల అభిలాష్ గౌడ్ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మేడల అభిలాష్ గౌడ్ కాచిగూడలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీల డిమాండ్ల సాధన కోసం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో పనిచేస్తానని తెలిపారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణగదొక్కాలని చూస్తోందని ఆరోపించారు. బీసీలతో పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు అవుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ ఆరుణ్ బాబు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు, వృద్ధుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకాల వివరాలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
వికలాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మ వివరణాత్మకంగా వెల్లడించారు.వికలాంగుల పునరావాసాన్ని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న ఏ డి ఐ పి పథకం కింద ఆధునిక సహాయక పరికరాల కొనుగోలు%-%అమరికకు అర్హులైన వారికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సాధారణ సహాయక పరికరాలకు రూ.15,000 వరకు, హై%-%ఎండ్ కృత్రిమ అవయవాలకు రూ.30,000 వరకు, మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు, వీల్చైర్లకు రూ.50,000 వరకు ప్రభుత్వం మద్దతు ఇస్తోందన్నారు. ఆరోగ్య బీమా పథకం ద్వారా సంవత్సరానికి రూ.1 లక్ష ఆరోగ్య బీమా అందుబాటులో ఉంది. ఇందులో సరిదిద్దే శస్త్రచికిత్సలు (రూ.40 వేల వరకు), అవుట్పేషెంట్ చికిత్సలు, డయగ్నస్టిక్ పరీక్షలు, థెరపీ సేవలు, ఆయుష్ మందులు, రవాణా భత్యం లాంటి సౌకర్యాలు ఉంటాయని మంత్రిత్వశాఖ వివరించింది. 2025%-%26 నాటికి మొత్తం 66,356 మంది లబ్ధిదారులు నమోదు కాగా, ఇప్పటివరకు రూ.9.9 కోట్లు ఖర్చయినట్లు తెలిపింది. వృద్ధుల కోసం అమలులో ఉన్న అటల్ వయో అభ్యుదయ యోజన (ఏవి వై ఏ వై) కింద గౌరవప్రదమైన జీవనం కోసం అనేక సేవలను సమన్వయం చేస్తున్నట్లు వెల్లడించింది. 2014%-%15 నుండి ఇప్పటివరకు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ ద్వారా 10.20 లక్షల మంది వృద్ధులకు ఆశ్రయం, ఆహారం, వైద్య సేవలు అందించబడినట్లు చెప్పింది. రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలు, వృద్ధులకు ఉచిత సహాయక పరికరాలు అందించే సహాయం కోసం 14567 ఎల్డర్లైన్ హెల్ప్లైన్, 2023%-%24లో ప్రారంభమైన జిరియాట్రిక్ కేర్గివర్ల శిక్షణ వంటి కార్యక్రమాలు ప్రధాన భాగాలని తెలిపింది. అంతే కాకుండా ఆయుష్ శాఖతో ఆరోగ్య సేవల కోసం ఒప్పందాలు, బ్రహ్మకుమారీస్ తో ఆధ్యాత్మిక ఆరోగ్య కార్యక్రమాలు, డిమెన్షియా అవగాహన కార్యక్రమాలు, డిజిటల్ లిటరసీపై శిక్షణ కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. జాతీయ సామాజిక భద్రతా పథకం (ఎన్ఎస్ ఏ పీ) కింద ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ రూ.200 నుంచి రూ.500 వరకు మాత్రమే ఉండి, పెంపుపై ఎలాంటి ప్రతిపాదనలూ లేవని మంత్రి స్పష్టం చేశారు. ఎన్జీవోలు, సంస్థల ద్వారా అవగాహన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలన్నీ వికలాంగులు, వృద్ధుల స్వాభిమానాన్ని, సక్రియ జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యమని కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్. వర్మ తెలిపారు.

# కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

» కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ డా. కడియం కావ్య





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
ఢిల్లీలోని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య సోనియా గాంధీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్తో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు ఎంపీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేవేంద్రను గెలిపిస్తే.. కునూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

» మూరులకు అభివృద్ధి పనులు కనిపించవు ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్ర ను గెలిపిస్తే కునూర్ గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకువస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. మంగళవారం జఫర్ గడ్ మండలం కునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కునూరులో రాజయ్యకు మొహం చెల్లకనే వేరే వాళ్ళను పంపించడాని విమర్శించారు. వచ్చిన వ్యక్తి కడియం శ్రీహరి ఎం చేశాడు అంటున్నాడు.., మూరు?లకు గ్రామంలో జరిగిన అభివృద్ధి కనిపించదని అన్నారు. కునూరు గ్రామం అభివృద్ధి చెందింది అంటే అది కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని తెలిపారు. కునూరు గ్రామానికి నాలుగు వైపులా బిటీ రోడ్లు వచ్చాయంటే కడియం శ్రీహరి వల్లనే వచ్చాయని కునూర్ లో ఓటు అడిగే హక్కు ఒక్క కడియం శ్రీహరికే ఉందని తెలిపారు. అధికారంలో ఉన్ననాడు ఎవరిని ఎలా మోసం చేయాలి, పనులు అమ్ముకోవాలి, పదవులు అమ్ముకోవాలి, పథకాలు అమ్ముకోవాలనే చూశారని అన్నారు. గతంలో రాజయ్యతో కలిసి కునూరుకు వచ్చినప్పుడు మహిళలు చెప్పులు, చీపుర్లతో తిరగబడ్డారాని అప్పుడు నేను మహిళలకు సర్దిచెప్పి ఆపానని అన్నారు. గీకుడు, గోకుడు అలవాటు నాకు లేదని, 30ఏళ్లుగా నీతి, నిజాయితీతో పని చేస్తున్నాని వెల్లడించారు. మాయ మాటలు మాట్లాడటంలో, మోసం చేయడంలో దిట్టలని, చేతకాని, చావలేని వాళ్ళు, దళిత బందులో పైసలు తీసుకున్న వాళ్ళు చాలా మాటలు మాట్లాడుతారని వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కునూరు గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్రను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. త్వరలోనే గ్రామంలో పాల కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 9**
వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు.మాజీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాలు విడిపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా,తెలంగాణ ప్రజల కోసమే సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆశయాలను సాకారం చేసిన సోనియా అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. తెలంగాణలో ఎలాంటి తల్లీ కన్నీరు కారవద్దనే ఉద్దేశంతో సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. ఆమెకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, టపాకాయలు పేల్చి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుబ్బ నాగేంద్రరావు చేసిన సేవలు మరువలేనివి

» గుబ్బ నాగేంద్రరావు మరణం సావిత్రి కన్య పాఠశాలకు తీరని లోటు







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో డిసెంబర్ 9**
అఫ్జల్ గంజ్ శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అల్పాహారంతో పాటు మౌలిక వసతులు కల్పనకు గుబ్బ నాగేంద్రరావు చేసిన సేవలు మరువలేనివని టీ క్యాట్ అధ్యక్షులు చేగురి వెంకటరమణ, పాఠశాల అడ్వైజర్ దేవర రాజేశ్వర్, అధ్యక్షులు దడువై రాఘవేందర్ లు పేర్కొన్నారు, ఈ మేరకు మంగళవారం మహారాజ్ గంజ్ లోని శ్రీ సావిత్రి కన్య ఉన్నత పాఠశాలలో గుబ్బ నాగేంద్రరావు సంతాప సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇక్కడ చదువుతున్న పేద విద్యార్థినీలకు గుబ్బ నాగేంద్రరావు అల్పాహారంతో పాటు, షూలు, నోటు పుస్తకాలు, పాఠశాలకు కావలసిన కంప్యూటర్లు, ఉచితంగా అందించి తన ఉదారతను చాటుకున్న గొప్ప మహనీయుడు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకర విషయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుబ్బ నాగేంద్రరావు వ్యాపార రంగంలో ఏ విధంగా కష్టపడ్డారో అదే తరహాలో పేద విద్యార్థుల చదువు కోసం తాను ఎంతో కృషి చేశారన్నారు. ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం విద్యార్థులు నేటికీ జీవించుకోలేకపోతున్నారని అన్నారు. గుబ్బ నాగేంద్రరావు విద్యార్థులకు అందించే పౌష్టికమైన అల్పాహారంతో విద్యార్థులు ఎంతో సంతోషపడే వారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ రాచూరి దయానంద్, డెవలప్మెంట్ చైర్మన్ కట్ట మల్లేశం, కోశాధికారి వెంకటేశం, పాఠశాల అధ్యక్షులు దడువై రాఘవేందర్, ప్రిన్సిపాల్ శీతాలత, తమ్ముడు గుబ్బ సురేష్, కుమారులు గుబ్బ, కిరణ్, ప్రశాంత్, సభ్యులు వేణు, హరీష్, కాలే అమర్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట లో ఘనంగా.. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

» జన్మదిన వేడుకల్లో పాల్గొన్న 62, 63 డివిజన్ కార్పొరేటర్లు, నేతలు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
కాంగ్రెస్ అధినేత్రి, స్ఫూర్తిదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కాజీపేట చౌరస్తా లో ఘనంగా జరిగాయి. మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని, ఆయా డివిజన్ నేతలు, నాయకులతో కలిసి 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ-సయ్యద్ రజాలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో స్థిరత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం శ్రమించిన నాయకురాలు సోనియా గాంధీ అని, దేశానికి కీలక సమయాల్లో నాయకత్వం చూపి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాడిన మహానుభావి" అని పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం, విద్య%-%ఆరోగ్య రంగాలలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలు ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి..

» గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం
» సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి ఊరును బాగు చేసుకుంటారో.... వేరే వాళ్లకు ఓటు వేసి ఊరును ఆగం చేసుకుంటారో ప్రజలు ఆలోచించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలంలోని పామునూర్, కోమటిగూడెం, రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు.

**బంజరు మాటు పూర్తి చేసి సాగు నీరు అందిస్తా....**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోలపల్లి సంపత్ రెడ్డిని గెలిపిస్తే అతి త్వరలో పామునూర్ బంజరు మాటు పూర్తి చేసి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే 3నెలల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతాలో 40ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

**కోమటి గూడెం, రంగరాయగూడెం గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది.....**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పనికర సోమయ్య, జులుకుంట్ల శిరీష్ రెడ్డిని గెలిపిస్తే కోమటిగూడెం, రంగరాయగూడెం గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాషాగూడెం గ్రామానికి మట్టి రోడ్డు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. కోమటి గూడెం లో కాలువ పై బ్రిడ్జి నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతలో కోమటిగూడెంకు 30, రంగరాయగూడెంకు 30 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. మీరు అడిగిన పనులన్నీ చేసే బాధ్యత నాదని అందుకు మీరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**ఇప్పగూడెం గ్రామ అభివృద్ధికి 2కోట్లు మంజూరు చేస్తా.....**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మందపురం రాణిని గెలిపిస్తే ఇప్పగూడెం గ్రామ అభివృద్ధికి 2కోట్ల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ గా రాణి గెలిచిన వెంటనే కోటి రూపాయలు ఇస్తానని తెలిపారు. అలాగే రెండో విడతలో 100 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. రాజకీయ విభేదాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనేదే నా ఆలోచన అని తెలిపారు. ఇప్పటికే ఇప్పగూడెం గ్రామంలో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసుకున్నామని, 54 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. ఇప్పగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వాళ్లను నమ్మితే 5ఏళ్ళు అవస్థలు పడతాం!



» గ్రామాల అభివృద్ధిని, నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారు
» సిద్ధాంతాలు లేని అవకాశవాదులు
» నిజాయితీగా ఉంటాను, నిజాలే మాట్లాడుతాను
» చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం
» చిల్పూర్ మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది
» కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి









**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం ఉంటుందని ఎవరో మూరు?లు మాట్లాడిన మాటలు నమ్మవద్దని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని ఫతేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొంత మంది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆగం చేయాలని చూస్తున్నారని, వారి మోసపూరిత మాటలు నమ్మితే 5ఏళ్ళు అవస్థలు పడతామని అన్నారు. అధికారంలో ఉన్ననాడు ఏమి చేయని వారు ఇప్పుడు ఎం చేస్తాడని అన్నారు. కులపోడు అని కూడా చూడకుండా దళితబంధుకు 2లక్షలు తీసుకున్నాడని ఆరోపించారు. ఇక్కడ ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యే గా నేనే చేయాలని జనగామ ఎమ్మెల్యే ఇక్కడ ఏమి చేయలేదని గూట్లో రాయి తీయలేని వాడు ఏట్లో రాయి తీస్తాడు అన్న చందంగా వాళ్ళు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. చిన్నపెండ్యాల నుండి ఫతేపూర్, గార్లగడ్డతండా వరకు 18 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు అయిందని 6నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని తెలిపారు. చిల్పూర్ గ్రామంలోనే మండల కేంద్రం ఉంటుందని త్వరలోనే మండల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొత్త మండలాలు ఏర్పాటు చేస్తే మల్కాపూర్ ను మండలంగా ఏర్పాటు చేయిస్తానని మాత్రమే చెప్పానని అన్నారు. కొంతమంది మూరు?లు మోసగించే మాటలు మాట్లాడుతున్నారని అలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే చెప్పుతో కొట్టండని అన్నారు. నేను నిజాయితీగా ఉంటాను, నిజాలే మాట్లాడుతానని స్పష్టం చేశారు. చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా..



» ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా..
» కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి: ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘువంశీ ఓటర్లకు విజ్ఞప్తి







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
బిఆర్ఎస్ బలపరిచిన ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. గడ్డం రఘువంశి గా మీ ముందుకు వచ్చానని, ఐనవోలు గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, 'కత్తెర" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఐనవోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గడ్డం రఘు వంశీ ఓటర్ మహాశయులను కోరారు. మంగళవారం ఐనవోలు గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా రఘువంషి పని చేస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల ఇన్చార్జ్ పోలపల్లి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తాటికాయల కుమార్, కార్యదర్శి కాటబోయిన అశోక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ తండా వెంకటయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి-రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పట్టపురం ఎల్ల గౌడ్, సీనియర్ నాయకుడు తీగల లక్ష్మణ్ గౌడ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు ప్రవీణ్, సరిత- జాన్సన్, జయమ్మ-కొమురయ్య, ఇషాక్, యాకూబ్, ప్రదీప్, రమేష్, సుజాత-కుమార్, నాగలక్ష్మి-అశోక్ నాయకులు చింత అశోక్, కొత్తూరు రాజు, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నేతలు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 9**
తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను హైదరాబాదులో 62, 63,10 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ-సయ్యద్ రజాలి, తోట వెంకన్న, నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పశ్చిమ లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న నేతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీ-పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, వివిధ డివిజన్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన సంబరాలు

**– మంథేన వెంకటేష్,సుతారి లక్ష్మన్ బాబు ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వేడుకలు**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 09**

అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని గోదావరిఖనిలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ ఆధ్వర్యంలో రమేశ్‌నగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో జన్మదిన కేక్ కట్ చేసి, అనంతరం సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు పాల్గొన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన రాష్ట్ర ఏర్పాటుకు తీసుకున్న ధైర్య నిర్ణయాన్ని ఇద్దరూ స్మరించుకున్నారు. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమాన్ని అర్థం చేసుకుని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రకటించిన అరుదైన నాయకత్వం సోనియాదేనని వ్యాఖ్యానించారు. మాట ఇచ్చినపుడు నిలబెట్టుకునే నేతగా ప్రజల్లో అపార విశ్వాసం పొందారని అన్నారు.దేశ ప్రధానిగా అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి, డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ప్రధాన మంత్రి పదవిని ఇచ్చిన మహానాయకత్వం ఆమెదేనని తెలిపారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పనిచేస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలని ప్రశంసించారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆమె ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ



ప్రజాభిమానంతో దేశ ప్రధానిగా అవతరించాలి అనేది తమ మనసులోని అభిలాష అని తెలిపారు.గత రెండేళ్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టో అమలులో సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు, మంత్రివర్గం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి, ప్రజాసేవలో ముందంజలో ఉన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వం ప్రశంసనీయం అని తెలిపారు.కార్యక్రమంలో వీరబోయిన రవియాదవ్, తాళ్లపల్లి నారాయణ, ఖలీం, అనిల్, శ్రీధర్‌తో పాటు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామకృష్ణ గెలుపుకై ప్రచార నిర్వహించిన : కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం డిసెంబర్ 9**



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామకృష్ణని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఐలాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి రామకృష్ణ లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు

## హుజూరాబాద్‌లో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**తెలుగు వెలుగు హుజూరాబాద్ డిసెంబర్ 09**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఓడితేల ప్రాణవ్ బాబు ఆదేశాల మేరకు,హుజురాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మేకల తిరుపతి, హనుమాన్ దేవస్థాన ఛైర్మన్ కొలిపాక శంకర్, మహిళ టౌన్ అధ్యక్షురాలు పుష్పలత, మండల మహిళ అధ్యక్షురాలు రాధ, మార్కెట్ డైరెక్టర్లు, మైనార్టీ కాంగ్రెస్ ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేకల తిరుపతి మాట్లాడుతూ.సోనియా గాంధీ త్యాగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గౌరవం అపారం. తెలంగాణను అందించి ప్రజల మనసుల్లో నిలిచిపోయిన మహానాయకురాలిగా చిరస్థాయిగా గుర్తింప పొందారని తెలిపారు.

# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులకు,కాంగ్రెస్ అభ్యర్థులకు

**తెలుగు వెలుగు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 9**

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ మద్దతు

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం అంబేద్కర్ భవనంలో పత్రిక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్,పాల్గొని మాట్లాడారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిపిఐ పార్టీ సర్పంచు వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని మద్దతు



ప్రకటించారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ సమస్య ప్రభుత్వం చూస్తాం,చేస్తాం అనే దశలో ఉన్నందున అదే నమ్మకంతో మద్దతు తెలుపుతూ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని వెల్లడించారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్యలపై ప్రతి సందర్భంలో స్పందిస్తూ అండగా నిలబడుతున్న కూనంనేనికి సిపిఐ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.ఏ పార్టీ కూడా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధిపై స్పందించని పార్టీలన్నీ వివక్షత చూపినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, సింగరేణి రిటైర్డ్ జి ఎం.ఏ ఆనందరావు,టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్,ఎస్సీ రిజర్వేషన్ పెంపు సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగ జోగారావు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చిలుముల గోపి కిరణ్,తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకులు మ్యాచెస్ ఇండికపల్లి శంకర్,సాంబశివ కిరణ కండె రాములు,ప్రవీణ్ కుమార్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఎస్ఎఫ్ఐ

**తెలుగు వెలుగు : కమలాపూర్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ఈరోజు నిరసన చేపట్టారు. హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియామకం ఇంకా లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, కమలాపూర్ మండల అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి అరుణ్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో దారా రోహిణి గెలుపునకు కదలిరండి

**– టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థి దారా రోహిణికి టీడీపీ సంపూర్ణ మద్దతు**

**– సర్పంచ్‌తో పాటు 14 వార్డుల అభ్యర్థులను గెలిపించాలని కట్రం స్వామి దొర పిలుపు**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9**

స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి, విజయం కోసం పార్టీలకతీతంగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర, పిలుపునిచ్చారు. దమ్మపేట సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి,తో పాటు 14 వార్డుల అభ్యర్థులను సైతం భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.మంగళవారం నాడు దమ్మపేటలో దివంగత నాయకులు నాయుడు చెన్నారావు, నివాసంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర, మాట్లాడుతూ, టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు బలపరిచిన దారా రోహిణి, అభ్యర్థిత్వానికి టీడీపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు."టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ఎస్‌లు ఉమ్మడిగా బలపరిచిన మన అభ్యర్థి దారా రోహిణి,కి 'ఉంగరం' గుర్తుపై ఓటు వేయాలి. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించడం మనందరి సామూహిక



బాధ్యత అని. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఈ విజయం కోసం అంకితభావంతో పనిచేయాలనీ. దమ్మపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ రోహిణి,తో పాటు 14 వార్డుల అభ్యర్థులను కూడా గెలిపించి, ఈ గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి అని స్వామి దొర, స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ వలీపాషా, నాయకులు నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నార్లపాటి శ్రీను, పొదిలి కృష్ణ, డొక్కా ప్రకాశ్, వల్లూరి వెంకటేష్, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, సున్నం శ్రీను, భవాని కృష్ణ, రజినీ లక్ష్మీ నారాయణ,తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఓటరును కలిసి, ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

## గ్రామాల అభివృద్ధికి బీజేపీనే భరోసా

**– రంజిత్ కుమార్ పిలుపు**

**తెలుగు వెలుగు : వరంగల్**



వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కనుకుంట రంజిత్ కుమార్, తెలంగాణలో జరుగుతున్న సర్పంచ్%-%వార్డు సభ్యుల ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రంజిత్ కుమార్ మాట్లాడుతూ "మన గ్రామాలు ముందుకు రావాలంటే, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాలకు చేరాలంటే బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాలు వేగంగా మారుతున్నాయి. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మీ ఓటు చాలా విలువైనది" అని తెలిపారు. గ్రామాల భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలు ఆలోచించి ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణా రాష్టాన్ని ప్రకటించిన తెలంగాణ ప్రజల ఆరాధ్యులు,మహోన్నత నేత సోనియా గాంధీ

**–రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**తెలుగు వెలుగు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9**

కొత్వాల ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు 4 కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ, తెలంగాణా ప్రజల ఆరాధ్యులు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యూపీఏ మాజీ చైర్మన్,ఏఐసీసీ అగ్ర నేత సోనియాగాంధీ జన్మదినం



సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు.పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు బర్త్ డే కేక్ ను కట్ చేసి సోనియాగాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యూపీఏ చైర్మన్ గా ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన త్యాగశీలి సోనియాగాంధీ,అని కొనియాడారు.సోనియా కుమారుడు రాహుల్ గాంధీ, ప్రధాని అయ్యే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకి రెడ్డి మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్ కలగట్ల నాగిరెడ్డి,చాంద్ పాషా డిస్ నాగేశ్వరరావు సందు ప్రభాకర్ సోమ వెంకట రెడ్డి ఆడెపు చిన్న వెంకట రామయ్య మార్గం అంకయ్య అజ్మీర జగదీష్ ఇట్టబోయిన రాజశేఖర్ ఆడెపు దయాకర్ శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ జిల్లా కోర్టు కు ఆర్మూర్లో మంజూరు చేయాలని వినతి పత్రం

**– ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుం న్యాయవాది జక్కుల శ్రీధర్**

**ఆర్మూర్, తెలుగు వెలుగు డిసెంబర్ (09)**



హైకోర్టు జడ్జ్ విజయసేన్ రెడ్డి ని ఈరోజు హైకోర్టు హైదరాబాద్ లో అడిషనల్ జిల్లా కోర్టు కు ఆర్మూర్ లో మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సానుక లంగా స్పంది%శీ%చారు. ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, సెక్రెటరీ జెస్సు అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ముద్దుల, గంగారాం,కృష్ణ పండిత్.ప్రమోద కుమార్, రెడ్డి,మురళి, పొడిటి శంకర్,ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

# మూడు లక్షలు పట్టివేత..

**గంభరావుపేట డిసెంబర్ 09 తెలుగు వెలుగు**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం స్థానిక ఎన్నికల కోడ్ లో భాగంగా మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతమైన పెద్దమ్మ స్టేజి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం రోజు మూడు లక్షల రూపాయలు సీజ్ చేసినట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు

# మడికొండ ఎస్ఐ తరగతి గదిలో ఉపాధ్యాయుడిగా

**తెలుగు వెలుగు , మడికొండ:**




మడికొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పెగడ రాజ్‌కుమార్ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను కలుసుకున్నారు. విధి నిర్వహణలో తీరిక లేకున్నా, విద్యార్థులతో మమేకమై సామాజిక శాస్త్రంలోని "ఆహార భద్రత" పాఠ్యాంశాన్ని బోధించారు. పోలీసు అధికారి నేరుగా పాఠం చెబుతుండటంతో విద్యార్థులు ఉత్సాహంగా, శ్రద్ధగా వినిపించారు. పాఠశాల వాతావరణం సందడిగా మారగా, ఎస్ఐ రాజ్‌కుమార్ యొక్క వినూత్న సేవాభావాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామ ప్రజలు ఆశీర్వదించండి...

# అభివృద్ధి చేస్తా

**స్వతంత్ర సర్పంచి అభ్యర్థి కే .సాయిదుర్గా అనిల్**




**దంతాలపల్లి తెలుగు వెలుగు :**
14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కారు పోతుల సాయి దుర్గా అనిల్ అన్నారు. కుమ్మరి కుంట్ల గ్రామంలో నాయకుల తో కలిసి మంగళవారం గ్రామంలో ఇంటిట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్ల వీరేష్, సంధ్య, జంపన్న,మంగి సంపత్, పద్మ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరియాపురం అభివృద్ధికి అర్పితే అనువైన నాయకత్వం

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**తెలుగు వెలుగు : గీసుగొండ**



మరియాపురం గ్రామపరిధిలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తిరుమల్ రెడ్డి అర్పితని విజయం సాధింపజేయాలని, అలాగే వార్డు సభ్యులుగా కొడగాని శిరీష, తుమ్మ జాన్ భాస్కర్, అడ్డాల దశరథ్, బిట్ల శివప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల పంపిణీ, గ్రామ పంచాయతీని తిరిగి జాతీయ ఉత్తమ గ్రామంగా నిలిపే చర్యలు, స్మశాన వాటికకు సిసి రోడ్డు%-%నీటి సదుపాయం%-%లైటింగ్, వీధి దీపాల పునరుద్ధరణ, మహిళా సాధికారికం, ఓపెన్ జిమ్, క్రీడల ప్రోత్సాహం వంటి అభివృద్ధి పనులకు అర్పిత కుటుంబం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ అభివృద్ధి ధోరణి కొనసాగాలంటే అర్పిత%-%దిలీప్ రెడ్డికి ఓటు అవసరమని పేర్కొన్నారు. సర్పంచ్ అభ్యర్థి అర్పిత దిలీప్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజల సేవే నా ధర్మం. నీతి, నిజాయితీతో మరియాపురం అభివృద్ధికి నన్ను అంకితం చేసుకుంటాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, సహా ఇంచార్జ్ ల్యాదల్లి సంపత్, గ్రామ ఎన్నికల ఇంచార్జ్ పోలెపాక సుమన్, మాజీ ఎంపీటీసీ గొర్రెకుంట, మరియాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోనియా జన్మదిన వేడుకలు మహిళా కాంగ్రెస్ సందడి

**- వెన్నెం రజిత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**తెలుగు వెలుగు**
**కరీంనగర్,డిసెంబర్ 09**



నగరంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు హర్షాతిరేకంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన నాయకురాలు సోనియాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మహిళా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నెం రజిత రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్‌రోడ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సోనియా దీర్ఘాయుష్షు, ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగాలని వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి జయంతి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనియా గాంధీ నిర్ణయాలే తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం రూపుదిద్దేలా చేశాయని, ఆమె తీసుకున్న దిశానిర్దేశాల వల్ల కోట్లాది ప్రజల జీవితం మారిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తుచేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, సీనియర్ నేతలు ఆకారపు భాస్కర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నగర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయంతి వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు.

# జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు.

**తెలుగు వెలుగు / జగిత్యాల**
**డిసెంబర్ 09**

డిసెంబర్ 9 విజయ్ దివస్ సందర్భంగా కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, గులాబీ బెలూన్లు గాలిలోకి వదిలి, తాసిల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజుల ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడింది తెలంగాణ ప్రజల ఆకాంక్ష సహకారానికి తొలి అడుగుపడ్డ చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని అన్నారు తెలంగాణ తల్లిని మార్చిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే.బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు సకాల మర్యాదలతో గాంధీ భవన్ కు సాగనంపుతాం.రాష్ట్రం ఏర్పాటు వల్లనే ఇవాళ పిసిసి, సీఎం అవకాశం వచ్చాయి. తెలంగాణ ను వ్యతిరేకించిన వ్యక్తే సీఎం కావడం రాష్ట్ర దురదృష్టం.



ఆరు గ్యారంటీ లలో అబద్దాలు తప్ప అమలు అయ్యింది ఏది లేదు. ఆసరా పెంపు లేదు, మహిళా లక్ష్మి, స్కూటీ లు, మంచి రోజులు పూర్తయినా తులం బంగారం ఊసేలేదు. విద్యా వైద్యం పేదలకు అందేలా కృషి చేసిన మహానేత మాజీ సిఎం కేసీఆర్ . ఉద్యమంతో రాష్ట్ర సాధనకు తొలి అడుగు పడిన రోజు డిసెంబర్ 9. కేసీఆర్ వల్లనే రాష్ట్ర సాధన సాధ్యం అయ్యింది.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే పట్టుదలతో దీక్షను ప్రారంభించారు. నవంబర్ 29 న ఆమరణ దీక్ష ప్రారంభించి, డిసెంబర్ 9 ప్రకటన తో ముగించారు.బలి దేవత అన్న వ్యక్తే, అదే పార్టీలో చేరి, సీఎం అయ్యాక బలి దేవత కే భజన చేస్తున్నాడు.తన ఊపిరి ఆగిన సరె, నాలుగు కోట్ల ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఊపిరి పీల్చుకోవాలని తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా దీక్ష పునినా వ్యక్తి కేసీఆర్ .కేసీఆర్ ఉద్యమ పటిమ, అమరుల త్యాగ ఫలం, విద్యార్థి, నిరుద్యోగ, యువత సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రం కళ సాకరం అయింది.ఏనాటికైనా తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్షా. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సమిండ్ల శ్రీనివాస్ శివ కేసరి బాబు శ్రీరాముల సత్య నారాయణ శ్రీధర్ రెడ్డి మహేందర్ మండల మరియు పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్ ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావుపట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం %దీ=గా % సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ కమలాకర్ రావు చింతల గంగాధర్ వెంకటేశ్వర రావు దయాల మల్లారెడ్డి కొరుగంటి రాము వనమాల నిరంజన్ బోగ గంగాధర్ నక్క గంగాధర్ రాగుల రాజు సాగి సత్యం రావు మల్లేశం విజయ రామ రావు ముసిపట్ల లక్ష్మీ నారాయణ ఎల్లా రాజన్న కిషోర్ నాదేం శంకర్ రవి గంగారం మల్లేశం గంగారెడ్డి సాంబారి గంగాధర్ జలంధర్ రిజ్వాన్ గంగ రావు శ్రీనివాస్ గౌడ్ గంగిపెల్లి వేణుమాధవ్ పెండం గంగాధర్ ప్రశాంత్ రావు లక్ష్మణ్ రావు సాగర్ రావు సందకరి సురేష్ గాజుల శ్రీను తోట మహేష్ బాలే చందు లింగన్న భాస్కర్ నాయక్ సుమన్ మోహన్ నీలి ప్రతాప్ ప్రణయ్ అరవింద్ బత్తిని లింగన్న పోచమల్లు రాజేష్ నారపాక రవీందర్ చేనే తిరుపతి యోహాన్ వెంకట్ నవదీప్ రమేష్ జూనెడ్ జవీద్ చరణ్ వేణు శరత్ లోకేష్ మణి ఇమ్రాన్ రఫీక్ మహిళ నాయకులు అనురాధ లత కవిత సత్తెమ్మ సరిత బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు యువకులు మహిళలు నాయకులు యువకులు మహిళలు తదితరులు రైతులు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**తెలుగు వెలుగు న్యూస్**
**నందిగామ**

ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభం పేదవాడి సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ అంకితభావం కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల కలయికతో లబ్ధిదారులకు భారీ ప్రయోజనం నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా హాజరై అధికార యంత్రాంగం మరియు కూటమి నేతలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు పేదవారికి గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా 1,50,000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 1,00,000 రూపాయలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులనుంచి 27,000 రూపాయలు %×నూ% కింద 12,000 రూపాయలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ కానున్నట్లు వివరించారు అదేవిధంగా అర్బన్ లోకల్ బాడీ (%ఖూదీ%) ప్రాంతాల్లో 2,50,000 మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఖణూ%) ప్రాంతాల్లో 2,89,000 వరకు ప్రయోజనాలు అందనున్నాయని తెలిపారు కూటమి ప్రభుత్వం పేదవాడి సంక్షేమానికి కట్టుబడి ఉందని కూడు%-%గూడు%-%గుడ్డ అనే నినాదంతో సామాన్యుడి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నటసార్వభౌమ నందమూరి తారకరామారావు వారసత్వాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అప్పుల



భారంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి%-%సంక్షేమం అనే రెండు కళ్ల సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని సౌమ్య తెలిపారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ అలాగే సంబంధిత శాఖ మంత్రివర్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ప్రారంభంతో నందిగామ ప్రాంతంలో పేదల గృహాల కల మరింత చేరువైందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ కమిటీల ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు వివిధ హోదాల డైరెక్టర్లు నీటి సంఘం అధ్యక్షులు వివిధ హోదాల కూటమి నేతలు అధికార యంత్రాంగం లబ్ధిదారులు పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నందిగామ లో హెల్మెట్ పై ఏసీపీ ఆధ్వర్యంలో అవగాహన

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**



నందిగామ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించండి ఇంటికి క్షేమంగా వెళ్ళండి అని హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏసీపీ తిలక్ సీఐ వైవిల్ నాయుడు పాల్గొన్నారు నందిగామ ఏసిపి తిలక్ సీఐ వైవిఎల్ నాయుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ఉంటుందని దీన్ని గ్రహించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఏసీపీ తిలక్ మాట్లాడుతూ హెల్మెట్ లేని సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, అర్జెంటు అవసరం కూడిన ప్రయాణంలో ఖచ్చితంగా మనతో హెల్మెట ద్విచక్ర వాహనం ముందు ఉన్న వారిపై వెనక కూర్చున్న వారిపై ఉండడం ద్వారా అనుకోని ప్రమాదాల నుంచి మనం తప్పించుకునే అవకాశాలు 100% ఉంటాయని కాబట్టి విధిగా హెల్మెట్లు ధరించాలంటూ నందిగామ హైవే లో వై జంక్షన్ దగ్గర కార్యక్రమం నిర్వహించారు వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసే వారికి గులాబీలు ఇచ్చి ఇలాగే కొనసాగాలని అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ పోలీసులు ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు

# మచ్చాపూర్ అభివృద్ధికి మమత హామీ

**– సేవే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి వేల్పుల మమత**

**తెలుగు వెలుగు : గీసుగొండ**
మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వేల్పుల మమత, ప్రజల అభివృద్ధి ఆశయాలను కేంద్రీకరించిన ప్రణాళికలను గ్రామస్తుల ముందుంచారు. "మీ ఆశ%ౌా% మా శ్వాస" అనే నినాదంతో సాగుతున్న తన ప్రచారంలో, గ్రామంలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. మమత మాట్లాడుతూ 15 ఏళ్లుగా తమ కుటుంబం ప్రజల సేవలో ఉన్నదని, ఇక ముందు కూడా అదే శ్రద్ధతో గ్రామ సమస్యలను ఎదుర్కొంటామని తెలిపారు. ముదిరాజ్ వాడలో మురుగునీటి నిల్వ సమస్య, డ్రైనేజీ పునరుద్ధరణ, వీధి దీపాల మరమ్మత్తు, గ్రామ శుభ్రతు ఇవన్నీ ప్రాధాన్యతగా తీసుకుంటానని చెప్పారు. కోతుల, కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాంపూర్ పల్లె చెరువు మత్తడి ఎత్తు పెరగడంతో మచ్చాపూర్ రైతుల 40 ఎకరాల భూములు మునిగిపోతున్నాయని, దీనికి పరిష్కారంగా మత్తడి ఎత్తు తగ్గించే చర్యలు తీసుకుంటానని తెలిపారు. జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలను 7 రోజుల్లో అందించేలా గ్రామ వ్యవస్థను బలపరుస్తానని చెప్పారు. అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, కొత్త మరుగుదొడ్లు, మహిళా సమాఖ్య భవనం నిర్మాణయి ఇవన్నీ ప్రాధాన్యంగా చేపడతానని తెలిపారు. కొత్తగా కొనుగోలు చేసిన బొడ్రాయి స్థలంలో గార్డెన్ ఏర్పాటు చేయడం, హనుమాన్, నాగేంద్రస్వామి, కాటమయ్య, పోచమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ ఆలయాల వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం, రజకుల ఆరాధ్యదైవం



మడేలయ్య దేవాలయ నిర్మాణానికి కృషి చేయడం కూడా తన ప్రణాళికలో భాగమని చెప్పారు. హిందూ, ముస్లిం, దళిత స్మశాన వాటికల అభివృద్ధి, యువతకు వృత్తి శిక్షణ కేంద్రాల ఏర్పాటు, గ్రామంలో చిన్న గ్రంథాలయం ప్రారంభం, ఆస్తి%–%కుటుంబ వివాదాల పరిష్కారం కోసం పెద్దల కమిటీ ఏర్పాటు వంటి కీలక అంశాలను వివరించారు. ఇల్లు లేని పేదలకు 308 సర్వే నంబర్‌లో పట్టాలు మంజూరు చేయాలని గ్రామసభలో తీర్మానం చేయిస్తానని చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి సేవలను అందిస్తామని తెలిపారు. దసరా రోజున పాలపిట్ట దర్శనం, బొడ్రాయి ఉత్సవాలు, జమ్మి పూజ వంటి సంప్రదాయాలను మళ్లీ ప్రారంభిస్తామని చెప్పారు. మచ్చాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రి కొండా సురేఖ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకురావడంపై కృషి చేస్తానని మమత వెల్లడించారు. చివరిగా, "పదవి లేకున్నా మా కుటుంబం ప్రజల మధ్యే ఉంటుంది%ౌా% మీ సేవలో నిలబడేందుకు నాకు మరో అవకాశం ఇవ్వండి" అంటూ ఎస్‌ఎల్.నం%–%1 ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను కోరారు.

# చిన్నమల్లారెడ్డి లో కాంగ్రెస్ నాయకుల ఇంటింట ప్రచారం..

**(తెలుగు వెలుగు ) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నీలం లక్ష్మీ రాజు కు మద్దతు గా మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా నీలం లక్ష్మీ రాజు ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు.



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామం మరింతగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో డిసిసి లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గోనె శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ పంపరీ లక్ష్మణ్,జనరల్ సెక్రటరీ కిరణ్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ, రాజాగౌడ్, మాజీ సర్పంచ్ రామాగౌడ్, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచ్ గా తాటిపర్తి రాజవ్వ ఏకగ్రీవం

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం డిసెంబర్ 9**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి రాజవ్వ ఏకగ్రీవంగా ఎన్నికైనారు





కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాతృమూర్తి రాజవ్వ ఏకగ్రీవంతో కొండాపూర్ గ్రామంలో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు అలాగే పెగడపల్లి మండలం రావులపల్లె సర్పంచ్ గా అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ ( మల్లారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండలంలోని రాజరాం పల్లి సర్పంచ్ గా ఇస్లావత్ రమేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే బీర్పూర్ మండలం దోనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా దాసరి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరి పైన నామినేషన్ వేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు

# గీసుకొండలో సంచలన నిర్ణయం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల గృహసహాయం

**– అల్లం బాలకిషోర్ రెడ్డి**



**తెలుగు వెలుగు , గీసుకొండ:**
గీసుకొండ మండల ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న అల్లం బాలకిషోర్ రెడ్డి మరో మహత్తర సేవా కార్యక్రమాన్ని ప్రకటించారు. మండలంలోని ఇల్లు లేని పేద కుటుంబాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, వారి కష్టాలు చూస్తూ మనసుకు తాకినట్లు వెల్లడించారు. "వర్షం పడితే కాగితపు పైకప్పు కింద వణికే కుటుంబాలు%ౌా% వారి బాధ నాకు నిద్రపట్టనివ్వలేదు. వారికి గౌరవంగా జీవించే ఓ ఇంటిని అందించటం నా మొదటి కర్తవ్యం" అని ఆయన భావోద్వేగంగా తెలిపారు. అల్లం బాలకిషోర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గీసుకొండ మండల పరిధిలోని ప్రతి ఇల్లు లేని కుటుంబానికి రూ. 3 లక్షల గృహసహాయం దశలవారీగా అందజేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేక బృందం గ్రామాల వారీగా ఇంటింటికీ వెళ్లి, పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించనుంది. అభివృద్ధి పనులు మాత్రమే కాదు, మానవీయతే తన సేవా కార్యక్రమాల పునాది అని బాలకిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. "పదవులు కాదు%ౌా% ప్రజల నమ్మకమే నాకు బలం. గీసుకొండలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదు," అని ఆయన తెలిపారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రాంతీయులు అభినందిస్తూ,"ఇది మాట కాదు%ౌా% నిజమైన సేవ" అని ప్రశంసిస్తున్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆర్ అండ్ బి అధికారులు..

**(తెలుగు వెలుగు ) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి..

**(తెలుగు వెలుగు ) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 09:**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ నాయకులు పండ్ల పంపిణీ

**– బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్**

**ఆర్మూర్, తెలుగు వెలుగు డిసెంబర్ (09)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రెడ్డి సూచలనతో ఈ రోజున విజయ్ దివాస్ సందర్భంగా పూజ నరెంధర్ బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి ఈ సందర్భంగా పూజ నరేందర్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ సాధన కోసం ఎంతో కృషిచేసి తెలంగాణ వచ్చుడు కేసీఆర్ సచ్చుడు అనే నిదానంతో ఢిల్లీ పీఠని గడగడ లాడించి చిన్న దినమే డిసెంబర్ 9, చరిత్రలో ఎన్నో తేదీలు ఉంటాయి కానీ తెలంగాణ తలరాతను మార్చిన చరిత్ర డిసెంబర్ 9, నాడు డిసెంబర్ 9 నా వేసిన విత్తనమే నేడు మనం అనుభవిస్తున్న స్వరాష్ట్ర ఫలం, ఎందరో మేధావులు విద్యార్థి అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ, ఆర్మూర్ పట్టణ ప్రజలకు యావత్ తెలంగాణ ప్రజలందరికీ ఇట్టి సందర్భంగా విజయ దివాస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాలిక్ బాబా,మైనారిటీ నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ అజీమ్, లతీఫ్, అహ్మద్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

**గంభీరావుపేట డిసెంబర్ 09 తెలుగు వెలుగు**
గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద మంగళవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాలలక్ష్మి, మల్యాల రాజ్వీర్, సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, గుడి కాడి బాలయ్య, శంకర్, చందు గౌడ్, సంతోష్ తో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి

**తెలుగు వెలుగు భద్రాది కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 ..**



చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 4వ తరగతి సిహెచ్ చదువుతున్న సిహెచ్ జైదీప్ ఈనెల 7న వర్తక సంఘ భవనం ఖమ్మం జిల్లా 30 %ష్ట్ర% నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ జయదీప్ కరాటే ఈవెంట్ లో స్వర్ణం సాధించాడు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థి అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

# బిఆర్ఎస్ తోనే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**దంతాలపల్లి తెలుగు వెలుగు :**
బిఆర్ఎస్ తోనే నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యం. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు దుబ్బాకుల సునీత వెంకన్న, గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తూ పార్టీ గెలుపుని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు కుమ్మరి కుంట్ల, రేపోని, రామంజపురం గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపును ఉద్దేశించి మంగళవారం మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రభావం మరోసారి గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తున్నదని కేసీఆర్ హాయ్ అంకె మళ్లీ ఓటర్లు మొగ్గు చూపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దుబ్బాకల సునీత వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, రైతు సమన్య సమితి మండల కోఆర్డినేటర్ వల్లద్రి మల్లారెడ్డి,



# కెసిఆర్ దీక్ష వలన సాధించిన తెలంగాణ..

**(తెలుగు వెలుగు ) నిజామాబాద్ జిల్లా భీంగల్ డిసెంబర్ 09:**
భీంగల్ మండల కేంద్రంలో మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తెలంగాణ కోసం ఆనాడు తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు ప్రాణానికి తెగించి ఆనాడు నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకి లెక్కచేయకుండా దీక్ష చేయడం వలన కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఇవ్వగా తప్పలేదు తెలంగాణ సాధన కోసం ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు యువకులు అనేక సంఘాలు కులాలు కలిసి పోరాటం చేస్తే తెలంగాణ సాధించినమని ఈరోజు భీంగల్ మండల కేంద్రంలో బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి చెప్పడం జరిగింది . ఆనాడు ఆంధ్ర పాలకులు మన రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తెలంగాణ రాష్ట్రం అవసరం లేదని పదేపదే అధిష్టానం కి చెబుతూ కాంగ్రెస్ నాయకులు వాళ్ళ స్వార్థానికి రాష్ట్రం అవసరం లేదని తేల్చి చెప్పిన తెలంగాణ ఉద్యమం తన భుజాల ఏసుకొని కెసిఆర్ బలమైన నాయకుడు కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధించినామని చెప్పారు గడిచిన 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో కరెంట్ విషయం గానీ వ్యవసాయ రైతులకు యూరియా గానీ ఎప్పుడు ఏ కొరత లేకుండా అందజేయడం జరిగిందని ఇవ్వాలా కరెంట్ విషయాన్ని వ్యవసాయ రైతులకు యూరియా విషయం గానీ పెన్షన్ విషయం గానీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలకి పాల్పడుతుందని ఆరోపించారు ఇప్పుడున్న సర్పంచ్ ఎలక్షన్లో ప్రజలు ఆలోచించి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో నిర్వహణ

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట,డిసెంబర్ 9**
ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా%-%అర్చనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను సందడి చేశారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ ఎ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అచంచల నిబద్ధతతో చేసిన కృషి అపారం. ఆమె సంకల్పంతోనే కోట్లాది ప్రజల కల నిజమైంది. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరు. ఆమె ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని మనమందరం కోరుకుంటున్నాం, అని పేర్కొన్నారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజేతలుగా నిలపాలని ప్రజలను ఆయన



పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బంధు%-%రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డుల జారీతో పాటు నిరుపేదలకు ఇండ్లను కల్పించే 'ఇందిరమ్మ ఇండ్లు' వంటి ప్రజాహిత పథకాలను గుర్తుంచుకొని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.
కార్యక్రమంలో వంగ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, మంకు ఐలయ్య, గ్రామ



శాఖ అధ్యక్షులు మీచ రాజయ్య, బండి మల్లయ్య, వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్, కురిమిళ్ళ చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కేటీకే తిరుపతిరెడ్డి, బుర్ర రమేష్, సరిముల సదానందం, మారెపల్లి వేణు, మారెపల్లి వంశీ, రేణిగుంట రవీందర్, రావుల రాజబాబు, భోగం రాజేందర్, దాసరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

- తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది
- అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 9**
మెదక్ జిల్లా మంగళవారం నాడు నర్సాపూర్లో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా







నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ కేవలం ఒక రాజకీయ నాయకురాలు మాత్రమే కాదు, త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీక. భారతదేశ ప్రజల కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె చేసినసేవలుఅనన్యసామాన్యం.ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, దేశ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి, కాంగ్రెస్ పార్టీకి అత్యంత కష్టకాలంలో నాయకత్వం వహించి, పార్టీని తిరిగి విజయపథంలో నడిపించారు. ఆమె చూపిన ధైర్యం, స్థైర్యం మనందరికీ ఆదర్శనీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించుకొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అప్పటినుండి అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చే ప్రయత్నంలోనే ఉన్నారని ప్రతిపక్ష పార్టీనాయకులు సజావుగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇకనైనా అలాంటి ఆరోపణలు మానుకోవాలని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, భారత్ గౌడ్, యధాగౌడ్, రవి యాదవ్, మోహన్ దాస్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# వీణవంక లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 9**
4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,లు మాట్లాడుతూ.. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది కెసిఆర్ లాంటి నాయకుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను టిఆర్ఎస్ పార్టీని తప్పుదోవ పట్టించి



విద్యార్థుల ఆత్మహత్యలకు కెసిఆర్ ఏ కారణము ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధి కి తెలంగాణ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండీ



రషీద్,మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగోప్పుల సంపత్ గ్రామ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండీ రజాక్ అవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాలుగోన్నారు

# మంథనిలో ఘనంగా తెలంగాణ విజయ్ దివస్...

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 9**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9న 'విజయ్ దివస్ గా ఘనంగా నిర్వహించుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మంగళవారం మంథని పట్టణంలోని బారత రాజ్యాంగ నిర్మాత డా,బీఆర్ అంబేద్కర్, పాత పెట్రోల్ బంక్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోబాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని అన్నారు. నవంబర్ 29న దీక్షా దివస్ ను



విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 09న 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్



ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య ఓటమి భయంతో ఘాతుకం

- సంగారెడ్డి జిల్లాలో ఘటన

తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మ ృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు.

# పేద బిడ్డకు వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 09:**
మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థికంగా సాయం కోసం ఎదురుచూస్తున్న ఒక దళిత బిడ్డ సౌజన్యకు కాలేజీ ఫీజు కోసం రూ.1,50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్యకి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

# 11న ఖని జవహర్ నగర్ స్టేడియంలో గ్రౌండ్ క్రిస్మస్ వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 09:**
క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని. ఈనెల 11న గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇంటర్ డినామి నేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్, రామగుండం నియోజకవర్గం పాస్టర్, క్రైస్తవ సంయుక్త ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ డినామి నేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, పాస్టర్ ఐజయ్య తెలిపారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ జన్మదిన పురస్కరించుకొని గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గత 11 సంవత్సరాలుగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలకు సందేశకులుగా పాస్టర్ రాజా హేబేల్ హాజరవుతారని, ముఖ్య అతిధులుగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ వేడుకలకు క్రిస్టియన్స్ కుటుంబ సభ్యులే కాకుండా మతాలకు, రాజకియ పార్టీలకు అతీతంగా అందరూ రావాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో పాస్టర్లు పి.డిలైట్, కె.సాల్మన్ రాజుతో పాటు ఆర్.జిమ్మిబాబు, దయానంద్ గాంధీ, రవిపాల్, ప్రహర్ష, గాబ్రియల్, థామస్, గంట భబిత తదితరులు పాల్గొన్నారు.

# కాటారం బీఆరెస్ సర్పంచ్ అభ్యర్తిగా పంతకాని సడవలి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 9**
బీఆరెస్ మంథని నియోజకవర్గ బీఆరెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు కాటారం బీఆరెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్తిగా పంతకాని సడవలిని ఎంపిక



చేసినట్లు బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, బీఆరెస్ యువనాయకుడు జక్కు రాకేష్ లు తెలిపారు. బీఆరెస్ నాయకులు, కార్యకర్తలు బీఆరెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పంతకాని సడవలి గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. పార్టీ ఆదేశాలను దిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని, కావున కార్యకర్తలు, నాయకులు అధిష్టానం ఆదేశాలను తూచా.. తప్పకుండా పాటించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 9**
మహదేవ్ పూర్ మండలం పెద్దంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాడి స్వప్న మహేష్ మరియు వారితో పాటు బిసుల స్వామి, గావిడి చౌదరి, దుర్గం బానయ్య, జనగామ చంద్రయ్య, జాడి పోచక్క లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు... మంథని మండలం అడవి



సోమన్ పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.....

# సంపాదన మీద ఉన్నశ్రద్ధ అభివృద్ధిపై చూపించని ఎమ్మెల్యే శ్రీధర్..

- రెండేళ్ల మంత్రి పదవిలో బ్రిడ్జికి సున్నం వేయించలేని దుద్దిళ్ల
- ఆరవై ఏండ్ల పాలనలో ఆకలి తీరలే...గౌరవంగా బతికే పరిస్థితుల రాలే
- పీవీ తర్వాత ఒక్క వంతెన నిర్మించని దుద్దిళ్ల శ్రీధర్ కుటుంబం
- అమాయకంగా ఓటువేసి అధికారం ఇవ్వడమే మా వర్గాల తప్పు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 9**
దుద్దిళ్ల శ్రీధర్ ఆయన కుటుంబానికి సంపాదన మీద చూపించే శ్రద్ధ అభివృద్ధిపై చూపించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి మానేరుపై ఉన్న వంతెనను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ రెండేళ్ల ప్రజాపాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో అడవిసోమన్‌పల్లి వంతెనను చూస్తేనే అర్థం అవుతోందన్నారు. వంతెనకు ఒకవైపు సగం వరకు సున్నం వేసి మరోవైపు వేయకుండా వదిలేశారని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మంత్రి సాధించిన ఘనకీర్తి ఇదేనని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు పీవీ నర్సింహరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వంతెన నిర్మించారని, ఈనాడు కనీసం వంతెనకు సున్నం వేయించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారని ఆయన విమర్శించారు. ఆనాడు మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలోనే తాము చెప్పామని, 40ఏండ్లు మీ కుటుంబానికి అత్యధికంగా ఉన్న ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు అవకాశం ఇస్తే ఏం చేశారని అన్నామన్నారు. నియోజకవర్గంలో రెడ్డీలు, వెలమలు, వైశ్యులు అధికంగా ఉన్నారని, బ్రాహ్మణ కులం తక్కువగా ఉన్నా అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు పీవీ దగ్గర నుంచి మీ నాయన మీరు సుమారు 60ఏండ్లు పాలించిన పుణ్యాన మా ఆకలి తీరలేదని, గౌరవంగా బతికే పరిస్థితులు రాలేదని, ఇల్లు, ఉద్యోగం వైద్యం సక్కగా లేదని వీటన్నింటి మీద దృష్టిపెట్టాలని చెప్పామని గుర్తు చేశారు. అయినా మంత్రిగా మొదటి సంవత్సరం వృధా చేసి రెండో సంవత్సరం కూడా వృదా చేసిందని అన్నారు. ఇప్పటి వరకు 24నెలల్లో 24పైసల పని చేయలేదని చెప్పడానికి అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. కుర్చీ మీద, సంపాదించే సమయం మీద మీ కుటుంబానికి ఉన్న శ్రద్ధ నియోజకవర్గంలో ఉన్న 85శాతం బీసీ ఎస్సీ మైనార్టీలపై లేదన్నారు. ఈ కులంలో పుట్టాలని అనుకున్నా అయినా మీ కోసమే ఈ కులంలో పుట్టానని శ్లోకాలు వల్లిస్తూ ఐస్ గడ్డతో చంపెస్తున్నాడని ఆయన వాపోయారు. సమాజాన్ని ఆకలితో ఉంచడానికి చూపంచే శ్రద్ధ సమాజాన్ని అభివృద్ధి చేయడంలో చూపించడం లేదన్నారు. మంత్రిగా రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఒక వంతెన కట్టినవా అని ప్రశ్నించారు. ఆనాడు పీవీ తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బ్రిడ్జిలు వంతెనలు , ప్రాజెక్టులు నిర్మించామని గుర్తు చేశారు. చెక్ డ్యాంలు నిర్మిస్తే వాటిని వృధా అన్నారని, కానీ ఈనాడు అవి ఎంత అద్భుతంగా కన్పిస్తున్నాయో గమనించాలన్నారు. ఎన్నికలు వస్తే నా తమ్ముడు నేను వస్తం మొన్నటి సారి వేయి రూపాయలు ఇచ్చినం లీడర్‌లను కోటి రూపాయలు పెట్ట కొనుగోలు చేసినం వచ్చేసారి ఐదు వేలు ఇస్తం రెండు కోట్ల వరకు ఇచ్చి లీడర్లను కొంటమని అహంకారంతో ఉన్నావే తప్ప ప్రజలపై ఏ మాత్రంప్రేమల లేదన్నారు. ఎప్పుడు పైసలే గెవులవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. దుద్దిళ్ల కులం కుటుంబం తక్కువ ఉన్నా ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మా వర్గాలు అమాయకంగా నీతి జాతి తెలువక నీకు నీ కుటుంబానికి ఓట్లు వేయడమే తప్పు అయితాందన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేస్తామని, లీడర్లను కొనుగోలు చేస్తామని, ఎలాగైనా గెలుస్తామని అనుకోవడం మీ అమాయత్వమన్నారు. మమ్మల్ని అంతం చేయడం, కేసుల పాలు చేసే ప్రయత్నాలు చేయడం కాదని, నా కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పోరాటం చేస్తామని, అధికారం ఉంటే సమాజం మేలు కోసం, ప్రతిపక్షంలో ఉంటే ప్రభుత్వంతో పాటు మీ మెదలు వంచి పని చేయించుకోడమేనని అన్నారు. మంచితనం ముసుగులో ఉండి ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని బహిర్గతం చేస్తామన్నారు. అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి చూసి కాంగ్రెస్ పార్టీ, దుద్దిళ్ల కుటుంబం అవమానపడాలని ఆయన అన్నారు. కనీసం బ్రిడ్జికి సున్నం వేయించలేని దద్దమ్మ మంథని ఎమ్మెల్యే అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు పెట్టి తమ్ముడితో భూములు, రియల్ దందా చేయిస్తున్నాడని ఆరోపించారు. వేల కోట్లుసంపాదిస్తున్న మంథని ఎమ్మెల్యే మంథని అభివృద్ధిపై శ్రద్ధ చూపడం లేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు విలువను చాటి చెప్పి ప్రజలను చైతన్యం చేస్తామని, ప్రజాక్షేత్రంలో దుద్దిళ్లను దోషిగా నిలబెడుతామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ తెలంగాణ తల్లి విగ్రహ ముందు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకు పోతుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ సాబీర్,నాయకులు కూరగాయల కొమరయ్య, పాత సత్యలక్ష్మి, బొజ్జ భారతి, సూగురి లక్ష్మి, గూడూరి మధు, ఇప్పపుల అజయ్,పుల్కం రాజు, పీర్ ముహమ్మద్, నిత్యానందరావు,నాగుల విష్ణు, రజాక్,సయ్యద్ సాబీర్, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, వస్తాది కృష్ణ, ముప్పిడి శ్రీధర్, కోలకాని రాజు, కొక్కుల రాజు, నాగుల రాము, నాగుల మహేష్, అరుణ్ తేజ్ చారి, రాజేశం, తిరుపతి, చంద్రశేఖర్, ప్రకాష్, అంజయ్య సాగర్ భాను రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో పంచడానికి మద్యం తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

- 1,33,000/- రూపాయల విలువ గల మద్యం, ఒక కార్ సీజ్.
- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు
- ఎన్నికల్లో మద్యం, డబ్బు పంపిణీ చేస్తే కఠిన చర్యలు
- బోయిన్ పల్లి ఎస్సై రమాకాంత్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో పంచడానికి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 1,33 వేల రూపాయల విలువగల మద్యాన్ని, కార్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు బోయిన్ పల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్థంభంపల్లి గ్రామానికి చెందిన సంతోష్, సుమన్ అనే ఇద్దరు వ్యక్తులు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని నందికమాన్ వద్ద గల వైన్స్ నుండి మద్యం కొనుగోలు చేసి స్థంభంపల్లి గ్రామానికి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ బృందం, బోయినపల్లి పోలీసులు దాడులు నిర్వహించాగా వారి వద్ద 1,33,000/- రూపాయల 253 లీటర్ల మద్యం లభించిందని, ఎన్నికల నియమావళి ఉల్లగించిన నేపథ్యంలో అట్టి మద్యం,వారు తరలిస్తున్న కార్ ను సీజ్ చేసి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే నియమావళి ప్రకారం చర్యలు తప్పవి ఎస్ఐ రమాకాంత్ హెచ్చరించారు.

## శేరిలా బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపు బాటలో చినింగి దుర్గామణి కిష్టయ్య

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 9**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు అయిన శేరీల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి చినింగి దుర్గమణి కిష్టయ్య తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కొన్ని గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు తొలి విడుదల చేసినటువంటి సందర్భాలలో శేరీల గ్రామపంచాయతీ ఏర్పాటు కాకపోవడంతో గ్రామ ప్రజలం మాకు ప్రత్యేక పంచాయతీగా కావాలి అని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ



ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి మా శేరీల గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడంతో బిజెపి సర్పంచ్అభ్యర్థిగా తామ భార్యామణి దుర్గమణి బరిలో ఉన్నా దాని గతంలో వెల్దుర్తి శేరిల ఉమ్మడి గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు నేను ఎంపీటీసీ ఉప సర్పంచ్ గా పనిచేశానని తనకు రాజకీయ అనుభవం సుమారుగా 20 ..25 సంవత్సరాల నుండి ఉన్నదని ఉమ్మడిగా వెల్దుర్తి శేరీలగ్రామ పంచాయతీ ఉన్నంతకాలం శేరీల గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మా శేరీల గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో శేరీల గ్రామ అభివృద్ధి కోసం తాను బిజెపి పార్టీలో చేరానని కేంద్ర ప్రభుత్వ పరిపాలన దేశంలో ఎంతో షర్షశ్యామలంగాజరుగుతుందని భారతదేశంలో నేడు ఎటువంటి అసంఘటిత పరిపాలన తాగకుండా బిజెపి పార్టీ ప్రధాన మంత్రిమోడీ పరిపాలన చూసి తాను బిజెపి పార్టీలో చేరానని నూతనంగా ఏర్పాటు అయిన తమ గ్రామానికి ఎంతో కొంత మేలు చేయాలని ఉద్దేశంతోనే బిజెపి పార్టీ తరఫునుంచి సర్పంచ్ అభ్యర్థిగా తన భార్యను బరిలో నిలబెట్టామని ఆయన తెలియజేశారు నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు అయింది మనగ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే అవకాశాన్ని వారికి ఇవ్వాలని శేరిల గ్రామ ఓటర్లను వేడుకుంటున్నామని తెలియజేశారు గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను తీర్చడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తామని తెలియజేశారు

## సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట :డిసెంబర్ 9**
రైతుల నుంచి ధాన్యం సేకరణలో జమ్మికుంట సప్తగిరి ఇండస్ట్రీస్ మిల్లు చేస్తున్న నిలువు దోపిడీ, భారీ అవకతవకలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.
మంగళవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా ఐకెపి కేంద్రాలకు కేటాయించిన ధాన్యాన్ని సప్తగిరి మిల్లు అనేక రకాల మోసాలతో సేకరించిందని ఆరోపించారు.
తేమ, తాలు, తప్ప పేర్లతో రైతులను భయపెట్టి పెద్ద ఎత్తున దోపిడీ చేసినట్లు



తెలిపారు.
ఐకెపి సెంటర్లలో సేకరించిన ధాన్యానికి, మిల్లు చూపించిన ట్రక్ షీట్లలో భారీ వ్యత్యాసం ఉండటం రైతులకు తీవ్రమైన నష్టం కలిగించిందని పేర్కొన్నారు.
ఒక్కో రైతు దగ్గర 10, 20, 30 క్వింటాళ్ల వరకు తగ్గించి చూపిస్తూ వ్యవస్థబద్ధంగా దోపిడీ చేశారని ఆరోపించారు.
అదేవిధంగా ఈ మొత్తం వ్యవహారం ఐకెపి నిర్వాహకులు, కొంతమంది అధికారుల కనుసన్నల్లోనే జరిగిందనే అనుమానం వ్యక్తం చేశారు.
ప్రకృతి వైపరీత్యాలు, పెట్టుబడుల భారంతో కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు వచ్చిన రైతులు కూడా మళ్లీ మోసాలకు గురవడం దురదృష్టమన్నారు.
వడ్లను ఆరబెట్టే ప్రక్రియలో, కొనుగోలు పూర్తయ్యే వరకు రైతులు పడుతున్న కష్టాలను వివరించారు.
రైస్ మిల్లర్లు ప్రభుత్వాన్ని, అధికారులను శాసించేలా వ్యవహరిస్తున్నా చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు.
అలాగే
గతంలో సప్తగిరి మిల్లు వడ్లను మరాడించి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం ఆలస్యమైనా చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు.
కోట్ల రూపాయల బ్యాంకు గ్యారంటీలను వినియోగించి దోపిడీ దందా సాగిస్తుండగా, కొందరు అధికారులు కూడా మద్దతిస్తున్నారని ఆరోపించారు.
ధాన్యం కేటాయింపులకు సరైన పూచీకత్తులు ఇవ్వకపోయినా మిల్లు యథేచ్ఛగా కార్యకలాపాలు సాగించిందని తెలిపారు.
వందలాది మంది రైతులకు జరిగిన నష్టాన్ని తక్షణమే రికవరీ చేసి, సంబంధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
విలేకరుల సమావేశంలో సిపిఐ జమ్మికుంట మండల కార్యదర్శి గజ్జి ఐలయ్య, వీణవంక మండల కార్యదర్శి రాంగోపాల్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్ష.. అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ...

- డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 09:**
కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. విజయ్ దివస్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ ఆమరుల స్థూపం వద్ద



తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అంటే పోరాటమని కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజునీ నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నామని నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదన్నారు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదని తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవన్నారు. నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేది కాదన్నారు. ఈ కార్యక్రమాల్లో మూల విజయరెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, గాధం విజయ, బాదే అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు మారుతి, దొమ్మెటీ వాసు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్, మేడి సదానందం, ఆర్శనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, నీరటీ శ్రీనివాస్, కోడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, బాలరాజు, గుంపుల లక్ష్మి, గుర్రం పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

బుధవారం డిసెంబర్ 10 2025

## స్నేహిత కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి :

# డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట :డిసెంబర్ 9**

జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్నేహిత కార్యక్రమం %-% పేజ్ 2 భాగంగా ఈరోజు జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ డాక్టర్ వెంకటరమణ స్నేహిత కార్యక్రమం లక్ష్యం విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు శక్తివంతం కావడం, రక్షించబడడం అన్నారు.

ఫోక్సో చట్టం, మంచి%-%చెడు స్పర్శ పై అవగాహన కల్పించుకోవాలని సూచించారు.

ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్నేహిత ఫిర్యాదు





పెట్టె ద్వారా ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు.

ఈ పెట్టెలను షీ%-%టీమ్ బృందాలు పర్యవేక్షిస్తాయని తెలిపారు.

విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవాలని, సుమంక్ విధానంలో చేతులు శుభ్రపరచడం గురించి అవగాహన కల్పించారు.బాలికల భద్రతలో కుటుంబం, సమాజం, విద్యా వ్యవస్థ అందరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ఎవరికైనా వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ, మండల విద్యాధికారి హేమలత, సిడిపిఓ సుగుణ, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజేందర్ రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ముందస్తు వెల్దుర్తి గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా ఒక్కసారి సర్పంచ్ గా గెలిపించండి

**- బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి దండేం ఆదర్శ్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 9**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీబిజెపి సర్పంచ్ అభ్యర్థిగా దండే%వా% ఆదర్శ్ ప్రచారంలో ముందంజలో ఉన్నారు వెల్దుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి తనను నిలబెట్టినందుకు బిజెపి పార్టీ తరఫున ప్రచారాలను మొదలు పెట్టామని పార్టీ నాయకులు కార్యకర్తలు తన వెంట ఉంటూ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నామని గడపగడపకు వెళ్లిన అందరూ స్వాగతిస్తూ తమకే ఓటు వేసి గెలిపిస్తామని చెప్పడంతో తనకు ఎంతో గెలుపుపై ధీమా ఉందని ఆయన వ్యక్తం చేశారు తనని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తానని కేంద్రంలో బిజెపి



పరిపాలన ఉన్నదని మెదక్ పార్లమెంట్ ఎంపీ రఘునందన్ రావు ఆశీర్వాద లతో వెల్దుర్తి మండల కేంద్రాన్ని ఎంతో అభివృద్ధి చేయడానికి ముందే ఉంటానని ఓటరులు నాపై దయ తలచి ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేయడానికి బిజెపి పార్టీ కార్యకర్తల నాయకులతో కలిసి గ్రామంలో ఉన్నటువంటి నీటి సమస్య మురికి కాలువలు రహదారులు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తీర్చడానికి బిజెపి పార్టీ నాయకులం అందరం ఉంటామని నేడు కేంద్ర ప్రభుత్వం లో పరిపాలన సాగిస్తున్నటువంటి ప్రధానమంత్రినరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా ఉన్నారు అంటే దేశంలోనే కాకుండా ప్రతి రాష్ట్రంలో గ్రామ గ్రామాన బిజెపి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసే కేంద్రంలో బిజెపి పరిపాలన సాగుతుందని అలాగే వెల్దుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీకి చెందినఅభ్యర్థి అయినటువంటి నాకు ఓటు వేసి గెలిపిస్తే సర్పంచ్ గా ఉన్నంత సమయంలో తాను వెల్దుర్తి గ్రామ ప్రజల కోసం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హాక్

**- కమిటీ కన్వీనర్ గా సంఘం లక్ష్మణరావు నియామకం.**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 9**

టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా కార్యదర్శి, నీటిపారుదారుల శాఖ సూపరిండెంట్ సంగేం లక్ష్మణరావు నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హాక్ కమిటీ కన్వీనర్గా నియమితులై పదవిని స్వీకరించిన సందర్భంగా, టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టే నాయకులు ఎదగడం టీఎన్జీవో సంఘానికి గర్వకారణంగా అభిప్రాయపడ్డారు. వ్యవస్థాపక అధ్యక్షులు మారం జగదీశ్వర్ గతంలో ఇరిగేషన్ శాఖ



రాష్ట్ర అధ్యక్షులుగా చూపిన నాయకత్వం స్థానంలో, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు కి ఈ అవకాశం దక్కడం కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గౌరవమని పేర్కొన్నారు. సంగేం లక్ష్మణరావు క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన నిజాయితీ, కృషి వంటి లక్షణాలు ఆయనను ఈ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్గా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా టీఎన్జీవో శాఖ తరఫున అభిలషించారు.

ఈ నియామకానికి కీలకంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ,రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, కరీంనగర్ జిల్లా టీఎన్జీవో సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్ ,గూడ ప్రభాకర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ,కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి ,టీఎన్జీవోల సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ,మహిళా నాయకులు ఇరుమల్ల శారద ,సునీత, నాయకులు రమేష్ గౌడ్ ,ప్రసాద్ రెడ్డి ,పోలు కిషన్ ,నాగరాజు ,కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి ,కామ సతీష్ పటేల్ ,లవ కుమార్, వెలిచాలా శ్రీనివాసరావు ,కరుణాకర్ ,అజ్గార్ అలీ ,శంకర్ ,జగన్ గౌడ్, కమలాకర్, శంషుద్దీన్ ,నారాయణ ,పూర్ణచందర్ ,రాజయ్య, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి. సుడా చైర్మన్



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 9**

గ్రామాల్లో సుడా చైర్మన్ సుడిగాలి పర్యటన గత బిఆర్ఎస్ సర్కార్ సర్పంచులను మోసం చేసింది నిధులు ఇవ్వకుండా, విధులు నిర్వర్తించకుండా అవమానించింది కాంగ్రెస్ సర్కార్ సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుంది.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్



సర్కారు కట్టుబడి ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లోని 10 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. గత బిఆరెస్ సర్కార్ సర్పంచులను అవమానించిందని, నిధులు ఇవ్వకుండా విధులు నిర్వర్తించకుండా మోసం చేసిందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు పెద్దపీట వేస్తుందని, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సుడా తరఫున గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.. బిఆర్ఎస్ బలపరుస్తున్న అభ్యర్థులను నమ్మొద్దని, రెండేళ్ల ప్రజాపాలన చూసి కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రజలు నిలబడాలని ఆయన కోరారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల అండదండలే మాకు విజయం

**-పోతిరెడ్డిపల్లి కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల ప్రభావతి**

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

నాటినుండి మా కుటుంబం రాజకీయ నేపథ్యం కలిగి ఉందని, ఎన్నో ఏళ్లుగా రాజకీయంలో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ, ప్రజలకు సేవలు అందిస్తూ వచ్చామని



ఆందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీలు నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల ప్రభావతి గౌతమ్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ మరొక్కసారి మమ్మల్ని ఆశీర్వదించి దీవించి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించగలని కోరారు. ప్రజా సేవే లక్ష్యంగా మా కుటుంబం పనిచేస్తుందని మరోసారి అన్నారు.

## ఏసీబీ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ పున్నంచందర్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయ 14 రోజుల హుండీ ఆదాయం 1.29 కోట్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వరాలయ హుండీల లెక్కింపు మంగళవారం భీమేశ్వర సదన్ పార్కింగ్ స్థలంలో ఆలయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా 14 రోజులకు గాను 1 కోటి 29 లక్షల 27 వేల 470 రూపాయల నగదు బంగారం 60 గ్రాములు 500 మిల్లి గ్రాములు, వెండి 3 కిలోల 800 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఊరు బాగు కోసం ముందు వరుసలో ఉంటాను

**- గ్రామపంచాయతీ నిర్మాణానికి 5 గుంటల సొంత స్థలం అందిస్తాను**

**తెలుగు వెలుగు - భీమదేవరపల్లి:**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వీరభద్ర నగర్ పంచాయతీ సర్పంచ్ బరిలో ఉన్న కొర్ర గోపాల్ ఊరి అభివృద్ధి కోసం ముందు వరుసలో తాను ఉంటానని సొంత ఖర్చులతో ఐదు గుంటల స్థలాన్ని గ్రామపంచాయతీ నిర్మాణం కోసం కొనుగోలు చేసి ఇస్తానని ప్రకటించారు. తన తండ్రి మంక్యా నాయక్ పేరు మీద తండా ఏర్పాటు చేసి ఊరు కోసం అనునిత్యం కృషి చేసేవాడని అదే స్ఫూర్తితో గ్రామంలో ప్రధాన రోడ్లను బాగు చేయడమే కాకుండా సబ్ స్టేషన్ ఏర్పాటు, తండా నుండి ముత్తారం తండాకు ప్రధాన రోడ్డు నిర్మాణము, తండాలో త్రాగునీరుకు ప్రత్యేక ఏర్పాట్లు అభివృద్ధి నినాదమే ధ్యేయంగా పనిచేస్తాను కావున ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వేములవాడ బార్ కార్యవర్గం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

# గ్రామ ప్రజలు..నన్ను ఆశీర్వదించి గెలిపించండి

**-నా తండ్రి అడుగుజాడల్లో నడుస్తా**
**-ఎల్లప్పుడూ మీకు గ్రామ సేవకుడిలా పని చేస్తా**
**-గడిపెద్దపూర్ కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలి హరికృష్ణ**

**తెలుగు వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**





తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆందోలు నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గ్ మండలం గడి పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలి హరికృష్ణ అన్నారు. తన తండ్రి ఎంపీటీసీగా గతంలో గ్రామంలో చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని, మా తండ్రి బచ్చలి సాయిలు అడుగుజాడల్లోనే తాను కూడా గ్రామ సేవకుడిలా పని చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నన్ను నమ్మి వారి అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తూ మన పంచాయతీని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే బాధ్యత నాదని ఆయన అన్నారు.